
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 352 | కర్నూలు | శుక్రవారం జనవరి 23 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ముగిసిన సీఎం దావోస్ పర్యటన.. ఏపీకి భారీ పెట్టుబడులు



**దావోస్‌లో చంద్రశేఖరన్‌తో మర్యాదపూర్వక భేటీ**
**వీలైనంత త్వరగా పూర్తిచేస్తామన్న చైర్మన్**
**ఇన్నోవేషన్ హబ్ కార్యక్రమాల నిర్వహణకు**
**టాటా ట్రస్టు నుంచి అధికారులను పంపిస్తాం**
**టూరిజం ప్రాజెక్టులనూ వేగవంతం చేస్తాం**
**స్పోర్ట్స్ సిటీల్లో పెట్టుబడులకూ చంద్రశేఖరన్ సానుకూలత**
**గత ఏడాది దావోస్ పర్యటనతో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయ్**
**తాజా పర్యటనతోనూ సత్ఫలితాలే: చంద్రబాబు**
**4 రోజుల పర్యటన ముగించుకుని వెనక్కి**
**నేటి ఉదయం 10 గంటలకు అమరావతికి**
**11 గంటల నుంచి సచివాలయంలో**
**అధికార కార్యక్రమాలకు హాజరు**

అమరావతి, జనవరి 22 రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న టాటా ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కోరారు. దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గురువారం ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. విశాఖలో టీసీఎస్ డెవల్‌పమెంట్ సెంటర్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. వీటిని వీలైనంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణకు టాటా ట్రస్టు నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపిస్తామన్నారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులనూ వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని.. ఈ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరగా చంద్రశేఖరన్ సానుకూలత వ్యక్తం చేశారు. ఈ ఏడాది దావోస్ పర్యటన ఎలా సాగిందని చంద్రశేఖరన్ ప్రశ్నించగా.. ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకోవడానికి ఇదో మంచి వేదికగా మారిందని.. ఏపీ బ్రాండింగ్‌కు, కొత్త పాలసీలపై మార్కెట్‌లో అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడిందని సీఎం బదులిచ్చారు.గత ఏడాది దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని, తాజా పర్యటన కూడా మంచి ఫలితాలే ఇస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను.. వనరులను సమర్థంగా ప్రపంచ దేశాలకు వివరించగలిగామని, గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. యూరప్‌లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు.

**4 రోజులు.. 36కుపైగా కార్యక్రమాలు.. :** నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని చంద్రబాబు స్వదేశానికి తిరుగుపయనమయ్యారు. భారతకాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 6.30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25కి హైదరాబాద్ చేరుకోనున్నారు. అక్కడి నుంచి 10 గంటలకు అమరావతి చేరుకుని.. 11 గంటల నుంచి సచివాలయంలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. దావోస్ పర్యటనలో 36కుపైగా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో మూడు సమావేశాల్లో పాల్గొన్నారు. ఐబీఎం సీఈవో అర్వింద్ కృష్ణ సహా 16 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన 9కిపైగా సెషన్స్, సమావేశాల్లో సీఎం పాల్గొన్నారు.

# మైనర్లకు సోషల్ మీడియా బ్యాన్..



ఆంధ్రప్రదేశ్‌లో 16 ఏళ్లలోపు పిల్లలు ఇక సోషల్ మీడియాను వినియోగించలేరా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అయితే, ప్రస్తుతానికి అలాంటి విధానం ఏదీ లేదు కానీ.. భవిష్యత్‌లో మాత్రం ఈ విధానం అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మంత్రి నారా లోకేష్ తాజాగా చేసిన కామెంట్సే ఇందుకు నిదర్శనం అని చెప్పొచ్చు. దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్.. బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చిన్న పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మైనర్ల సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ విధించాలని భావిస్తున్నట్లు తెలిపారు. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేని పరిస్థితి ఉందని, వారి భద్రత దృష్ట్యా బలమైన చట్టపరమైన వ్యవస్థ అవసరమవు తుందన్నారు. ఈ నేపథ్యంలోనే పిల్లల సోషల్ మీడియా వినియోగంపై ని యంత్రణ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను వాడకుండా నిషేధం విధించారు. పిల్లలు సోషల్ మీడియాను అతిగా వినియోగి ంచడం వలన శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రభావితం అవుతున్నారు. దీనిని గమనించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై బ్యాన్ విధించింది. భారత్‌లోనూ ఇలా చేస్తే చాలామందిలో వ్యక్తమవుతోంది. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ దావోస్ వేదికగా సోషల్ మీడియా వినియోగంపై చేసిన వ్యాఖ్యలు.. మరోసారి ఆ అభిప్రాయానికి బలాన్నిచ్చినట్లయ్యింది.తెలంగాణ సీఎంతో భేటీ..దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్.. అక్కడే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగంలో సంస్కరణలు, ఐటీ రంగ అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై వీరిద్దరూ చర్చించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాలు వేర్వేరుగా పోటీపడుతు న్నప్పటికీ, పరస్పర సహకారం, సమన్వయంతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నిలవగలవన్న నమ్మకాన్ని లోకేశ్ వ్యక్తం చేశారు. వీరిద్దరి భేటీకి సంబంధించిన ఫోటోలను మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్ చెబుతారా..



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్- 2026ను సమర్పించడానికి సిద్ధమ వు తున్నారు. ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి, ట్రంప్ సుంకాల పెంపు, చమురు ధరల్లో హెచ్చు తగ్గులు, మారుతున్న రూపాయి-డాలర్ సమీకరణం నేపథ్యంలో ఈ బడ్జెట్ కోసం చాలా మంది ఆసక్తికరంగా ఎదురుచూసు న్నారు. ముఖ్యంగా 2026 బడ్జెట్‌పై వేతన జీవులు, పన్ను చెల్లింపుదారులు దృష్టి సారించారు. నిర్మలమ్మ తమకు గుడ్‌న్యూస్ చెబుతారని ఆశపడుత న్నారు. ముఖ్యంగా వారు ఆశిస్తున్న నాలుగు ప్రధాన మార్పులు(ఃబీటణవబి 2026 ఏంటంటే..

**ఈ 4 అంశాలపై సానుకూలంగా స్పందిస్తారా.?**

**1. స్టాండర్డ్ డిడక్షన్ పెంపు**పెరుగుతున్న ద్రవ్యోల్బణం జీవన వ్యయాన్ని, నిత్యావసర ధరలను క్రమంగా పెంచుతోంది. ఈ నేపథ్యంలో తమకు మిగిలే నికర ఆదాయం విషయంలో మినహాయింపును పెంచాలని వేతన జీవులు కోరుకుంటున్నారు. పాత పన్ను విధానంలో ఈ పరిమితి రూ.50,000గా, కొత్త పన్ను విధానంలో రూ.75,000గా ఉంది. ఈ పరిమితిని ఈ బడ్జెట్‌లో రూ.1లక్షకు పెంచాలని ఆశిస్తున్నారు(

**2. ఎలక్ట్రిక్ వాహనాల కోసం స్పెషల్ ట్యాక్స్**చాలా మంది ఉద్యోగులు ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారు. పర్యావరణ హితమైన ఈ చర్యను కంపెనీలు కూడా ప్రోత్సహిస్తున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం.. కారు ఇంజిన్ సామర్థ్యం ఆధారంగా ట్యాక్స్‌ను లెక్కిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో దానిని మార్చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ప్రత్యేకమైన, అనుకూలమైన పర్క్విజిట్ వాల్యుయేషన్ నిబంధనలను తీసుకురావాలని కోరుతున్నారు.

**3. కొత్త పన్ను విధానం.. హోమ్‌లోన్ వడ్డీపై మినహాయింపు**హోమ్‌లోన్ తీసుకున్న ఉద్యోగులకు వడ్డీపై పన్ను మినహాయింపు లభించే వెసులుబాటు గతంలో ఉండేది. అయితే కొత్త పన్ను విధానంలో దానిని తీసేశారు. ఆ మినహాయింపును మళ్లీ వేతన జీవులకు అందించాలనే డిమాండ్ వస్తోంది. హోమ్‌లోన్‌తో ఇళ్లు కట్టుకుని వాటిల్లో నివసించే వారికి వడ్డీపై మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు(జనితీనీని ఃబీటణవబి 2026).

**4. రివైజ్డ్ రిటర్న్స్ గడువు పొడిగింపు**

ప్రస్తుతం.. సవరించిన లేదా ఆలస్యమైన ఆదాయపు పన్ను రిటర్న్‌లను డిసెంబర్ 31 వరకు మాత్రమే దాఖలు చేయవచ్చు. విదేశీ ఆదాయం, విదేశీ పెట్టుబడులు ఉన్న వ్యక్తులకు ఈ తుది గడువు సవాలుగా మారుతోంది. ఈ తుది గడువును పెంచితే పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయాన్ని కచ్చితంగా రిపోర్ట్ చేయడానికి వీలుంటుందనే సూచనలు వస్తున్నాయి.

# తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

**చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మార్గం**
**ఈ భూమండలంలో దారుణమైన చోరీ**
**భూముల రీ సర్వే తానే మొదలు పెట్టా**
**భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఘనత మాది**
**రైతుల గురించి ఏ మాత్రం చిత్తశుద్ధి లేని బాబు**
**ఏ రాయి పెట్టి కొలవాలో కూడా తెలియని పెద్దమనిషి**
**మీడియా సమావేశంలో మండిపడ్డ వైసిపి అధినేత జగన్**



అమరావతి,జనవరి22 : భూముల రీ సర్వే అంశంలో సిఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని స్పష్టం చేశారు. 2019కు ముందు భూములు సర్వే చేయడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీనే లేదని, తన పాదయాత్ర సమయంలోనే భూముల రీ సర్వే చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని జగన్ అన్నారు.2019 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సమగ్ర భూ సర్వే చేపడతామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి పారదర్శకంగా భూముల రీ సర్వే నిర్వహించామని జగన్ అన్నారు. రైతులకు, భూ యజమానులకు వివాదాలు లేకుండా, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా శాశ్వత భూ పత్రాలు అందించామని తెలిపారు. భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. బ్రిటిషర్ల కాలంలో దాదాపు వందేళ్ల క్రితం జరిగిన భూ సర్వే తర్వాత మళ్లీ 2020 డిసెంబర్ 21న భూముల రీ మధ్య భూ పంపకాలు జరిగినా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవస్థను రూపొందించామని అన్నారు. అలాగే రాష్ట్రంలో 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఒక రికార్డని.. ప్రతి సచివాలయంలో 10 మంది నిలిచిపోయే నిర్ణయాలేనన్నారు. యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీతో భూముల రీ సర్వే నిర్వహించామని, గ్రామ సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు జరిగేలా వ్యవస్థను తీసుకొచ్చామని జగన్ అన్నారు

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్..


రాంచీ, జనవరి 22: దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం విధించిన గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జార్ఖండ్ సింగ్‌భూమ్ జిల్లాలోని కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 15 మంది మావోయిస్టులు మరణించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్రతరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గిపోయింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే.. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయో భారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్‌ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కేంద్రం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది.ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీంతో దేశంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రాల్లో కూంబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా ఇటీవల.. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో వందాలది మంది మావోయిస్టులు మరణించారు. మరికొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో అగ్రనేతలు సైతం ఉండటం గమనార్హం.

# సంపాదకీయం


## గిరిజన జాతర ..మేడారం !

కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణెతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయీరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది.

# ఘనంగా సుజయేంద్ర తీర్థుల ఆరాధన







మంత్రాలయం, జనవరి 22,(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సుజయేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో సుజయేంద్ర తీర్థల ఆరాధన సందర్భంగా బృందావనానికి విశేష పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ప్రాకారంలో సుజయేంద్ర తీర్థల చిత్ర పటాన్ని స్వర్ణ రథోత్సవంలో ఉంచి అశేష భక్తుల నడుమ వైభవంగా ఊరేగించారు. అంతకు ముందు గ్రామ దేవత మంచాలమ్మకు, రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం సుజయేంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మఠం అధికారులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమ చేయూతతో రామాపురం ప్రభుత్వ స్కూళ్లకు నూతన శోభ రూ. 27.5 లక్షలతో వివిధ వసతుల కల్పన






శ్రీసిటీ,జనవరి 22(శ్రీచక్ర):శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ చేయూతతో పలు విద్యా వసతులు ఏర్పాటై తడ మండలం రామాపురం ప్రభుత్వ జెడ్పి హైస్కూల్, మోడల్ ప్రాథమిక పాఠశాలలు నూతన శోభను సంతరించుకున్నాయి.ఇక్కడ గతంలో అర్ధాంతర నిర్మాణంతో ఆగిపోయిన తరగతి గదులు, చాలీచాలని మరుగుదొడ్లు, ఇతర అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో ఐమాప్ సంస్థ ముందుకొచ్చి, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా 27.5 లక్షల రూపాయలు దీని బాగుకోసం వెచ్చించింది. ఒక నూతన భవనం నిర్మాణంతో పాటు అర్ధాంతరంగా ఆగివున్న ఏడు తరగతి గదులు,టాయిలెట్లు, వంటగది, ప్రహరీ గోడలకు మరమ్మతులు చేపట్టింది. ఇంకా తరగతి గదుల్లో డెస్కులు, బల్లలు ఏర్పాటు చేసింది.గురువారం శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, ఐమాప్ ఉన్నతాధికారుల సమక్షంలో ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి లాంఛనంగా నూతన వసతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇవామి మాట్లాడుతూ, స్థానిక విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఐమాప్ చొరవను అభినందించిన నిరీషా, శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు.మెరుగుపడ్డ విద్యావసతులను వినియోగించుకుని విద్యాపరంగా మంచి పురోగతి సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తడ ఎంఈఓలు వేముల, మల్లిఖార్జున, హెడ్ మాస్టర్లు మాధవి, పారిజాతమ్మ, ఇతర ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విద్యావసతుల కల్పనపై సంతోషం వ్యక్తం చేస్తూ, శ్రీసిటీ ఫౌండేషన్ మరియు ఐమాప్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా, ఇప్పటివరకు శ్రీసిటీ ప్రాంతంలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు,ఇతర వసతుల కల్పనకు మరియు ఇతర కార్యక్రమాలకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ నిధులలో సుమారు 3.30 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

# పత్రికా ప్రకటన జాబ్ మేళా నిర్మించడంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో





వరదయ్యపాలెం జనవరి 22(శ్రీ చక్ర) కోనేటి ఆదిమూలం శాసనసభ్యులు, సత్యవేడు నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో ఎంపీడీవో ఆఫీస్ ,నాగలాపురంనందు నందు జాబ్ మేళానిర్వహించడం జరిగినది ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోనేటి ఆదిమూలం శాసనసభ్యులు జాబ్ మేళా ను ప్రారంభించారు.ముఖ్య అతిథులు కోనేటి ఆదిమూలం ,ఓఒం జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలియజేశారు.ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13500/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల ,సత్యవేడు నందు స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలు హాజరవడం జరిగినది ఇందులో దాదాపు 700 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావున హాజరైన యువతీ యువకులు మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉద్యోగం పొందాలని అదేవిధంగా యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఆర్. లోకనాథం, డిఎస్డివో, ంజూబబట,మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ జాబ్ మేళాకి 12 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 247 మంది హాజరవుగా, 104 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ (రావశ్రీవఇబి)అర్హత పొందడం జరిగినది అలాగే 32 మంది ఇంటర్వ్యూకు షార్ట్ లిస్ట్ అవడం జరిగినది గుణశేఖర్ ఎంపీడీవో, నాగలాపురం మండలం, ఇల్లన్ గోవన్ ఏఎంసీ చైర్మన్, నాగలాపురం, ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




కోట జనవరి 22 (శ్రీ చక్ర):ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశం ఎంపీడీఓ అన్ ఫ్రెండ్స్ ఆల్ నందు ఎంపీడీవో దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు , అధికారులు హాజరయ్యారు.అంతేకాకుండా గత సమావేశంలో ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనల పరిశీలన,వాటి పనితీరు వివరాలు ను అధికారులు వివరించారు.అదేవిధంగా పొదుపు మహిళా సమాఖ్య ద్వారా మహిళలకు సర్వోన్నతాభివృద్ధి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారికి సాయం అందిస్తున్నట్లు పొదుపు ఏపీఎమ్ అనీలా అన్నారు.పలు శాఖల సమస్యలపై ఆ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో ఆయా శాఖల అధికారులకు సూచించారు.మండల సర్వసభ్య సమావేశానికి ఆం అంతేకాకుండా ఆర్ అండ్ బి కార్యాలయంలో అధికారులు సక్రమంగా ఉండడం లేదని పలువురు సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు,వాటి అభివృద్ధి,వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### మాధవరం లో బంద్ ను జయప్రదం చేయండి.. -మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పిలుపు



మంత్రాలయం జనవరి 22,(శ్రీచక్ర) :ఆదోని జిల్లా సాధనకై 24వ తేదిన 5 నియోజకవర్గాల్లో జరిగే బంద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 24వ తేదిన మంత్రాలయం మండలం లోని మాధవరం గ్రామంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదోని జిల్లా సాధనకై ఎంత వరకైన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు.

### ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూల్ సిపిఐ కార్యాలయంలో రైతన్న డైరీ నీ ఆవిష్కరించిన డాక్టర్ తిరుపాల్ రెడ్డి,




ఎమ్మిగనూరు, జనవరి, 22 (శ్రీ చక్ర):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కే.జగన్నాథం మాట్లాడుతూ రైతన్న డైరీ రైతు లోకం మాసపత్రిక దాదాపు 35 సంవత్సరాల నుండి ప్రచురించడం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించిన వ్యవసాయం ఉద్యాన పంటలు మరియు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు ప్రచురింప చేయబడతాయని వారు తెలిపారు. రైతన్న డైరీ రైతు లోకం మాసపత్రిక రైతులందరికీ ఇది దిక్సూచి అని ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం వల్ల వ్యవసాయం సంక్షోభంలో పడింది రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక చేసుకున్న అప్పులు కట్టుకోలేక ఆత్మహత్యల వైపు వెళుతున్నారని మరి కొంతమంది వలస కూలీలుగా మారుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే రైతులు ఆర్థికంగా ఉండాలంటే వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అ2+50% అమలు చేసి ఉంటే ఈరోజు రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు తెలిపారు. కావున రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందు కు రైతులను ఆత్మహత్యల వైపు వెళ్లకుండా వారిని చైతన్యవంతులు చేయడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాల వైపు నడిపించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తూ రైతులకు అండగా భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్ రైతు సంఘం నాయకులు రాముడు కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు

వరదయ్యపాలెం జనవరి 22(శ్రీ చక్ర) శ్రీసిటీ ఎస్ఐ ప్రియాంకతిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ పరిధి కేవీపీ పురం (రాచకండ్రిగ) వద్ద ఈ రోజు సాయంత్రం శ్రీసిటీ ఎస్ఐ ప్రియాంక వారి సిబ్బంది తో వాహన తనిఖీలు నిర్వహించారు,హెల్మెట్ లేని వాహన దారులకు అపారాద రుసుము విధిస్తూ ప్రయాణికులకు రోడ్డు భద్రత నియమాల ప్రణాళికలా గురించి ప్రయాణికులకు అవగాహనా కల్పించారు,ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల[illegible] క్షేమంగా వారి వా[illegible] గమ్యలకు సురక్షితంగా[illegible] చేరుకోవాల[illegible] ప్రయాణికులకు శ్రీ సిటీ ఎస్ఐ ప్రియాంక సూచించారు..



# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## సెట్కూరు సిఈఓ డాక్టర్ కె వేణుగోపాల్






కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సెట్కూరు సిఈఓ డాక్టర్ కె వేణుగోపాల్ పిలుపు నిచ్చారు. బి.తాండ్రపాడు నందు గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ యువత తమ అమూల్యమైన జీవితాలను మాదకద్రవ్యాల వినియోగం ద్వారా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు, శిక్షలు కఠినంగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగిస్తున్న వ్యక్తుల గురించిన సమాచారం తెలిసినప్పుడు నార్కోటిక్ హెల్ప్ లైన్ నెంబర్ 1972 కు తెలియజేయాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది ,సెట్కూరు కార్యాలయ సిబ్బంది, ఈగల్ కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, పారిశ్రామిక వేత్తలపై ఎందుకీ వివక్ష.. మంత్రి టీజీ భరత్ సమాధానం చెప్పాలి



కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల అరెస్టుపై బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. 700 కోట్ల బకాయిల కోసం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆందోళనకు దిగితే అరెస్టు చేస్తారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సొంత ఆల్కలీస్ ఫ్యాక్టరీ కి 36.68 కోట్లు ఒకేసారి విడుదల చేయడం జరిగింది. అలాగే బడా పారిశ్రామికవేత్తలైన కియా, అపోలో, హెరిటేజ్ కంపెనీ, అమరాన్ బ్యాటరీస్, అదానీలకు డబ్బులు ఇచ్చారు, కానీ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల చిన్నచిన్న బకాయిలు మాత్రం విడుదల చేయకుండా వారిని రోడ్డున పడేస్తున్నారు. అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలు వ్యాపారాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం చుట్టూ తిరిగినా వారి సమస్య పరిష్కారం కాలేదు కనుకనే ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆందోళన బాట పట్టారని వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల డిమాండ్లను బహుజన్ సమాజ్ పార్టీ పూర్తిగా సమర్థిస్తున్నట్లు చెప్పారు. బకాయిల కోసం కన్నీళ్లతో ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం సరికాదని, వెంటనే వారిని విడుదల చేసి వారికి రావాల్సిన బకాయిలను విడుదల చేయించాలని కోరారు.

# మసీదుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తా

## నూతన జామియా మసీదు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి




మంత్రాలయం , జనవరి 22,(శ్రీచక్ర) : మసీదుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన జామియా మసీదు ప్రారంభోత్సవ వేడుకలకు కోసిగి మండల నాయకులు మురళీ మోహన్ రెడ్డి,ధశరథ రెడ్డి,సూరజ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ముందుగా కర్నాటక రాష్ట్రం మల్ ఖేడ్ దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షాహ ముస్తాఫా ఖాద్రి అధ్వర్యంలో ప్రత్యేక ఫాతెహ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మతసామరస్యానికి అతీతంగా చేపట్టిన మసీదు నిర్మాణానికి తమ తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.అనంతరం జామియా మసీదు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి శాలువా కప్పి , పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ పెద్దలు , యూత్ సభ్యులు ఉన్నారు.



# అన్ని రకాల సివిల్ పనులలో క్వాలిటీ కంట్రోల్ విభాగం వారు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఎంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యూఐడిసి వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనులలో క్వాలిటీ కంట్రోల్ విభాగం వారు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఎంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యూఐడిసి వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనుల పురోగతి అంశం పై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని సివిల్ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి పనిలోనూ నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు..కర్నూలు?ఆదోని రహదారిపై చేపట్టిన ప్యాచ్ వర్క్ పనుల యొక్క నాణ్యతను వెరిఫై చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద పెండింగ్ లో ఉన్న ఇంటింటికీ కుళాయి కనెక్షన్లను మార్చి 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు





తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న ఐహెచ్హెచ్ఎల్ లను, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లను మార్చి నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పోషణ్ 2.0 కింద చేపడుతున్న అంగన్వాడీ కేంద్రాలకు కల్పిస్తున్న త్రాగు నీటి సౌకర్యాల్లో భాగంగా పెండింగ్ లో ఉన్న 3 అంగన్వాడీ కేంద్రాలకు త్వరితగతిన త్రాగు నీటి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న 22 అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్ సదుపాయాలను కూడా త్వరితగతిన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిఈడబ్ల్యూఐడిసి కింద చేపడుతున్న సివిల్ పనులలో వసతి గృహాలలో చేపట్టే మరమ్మతుల పనులు మొదటి ప్రాధాన్యతగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణంలో భాగంగా పరిశ్రమల మంత్రి వర్యులు శాంక్షన్ చేసిన కోటి రూపాయలతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఏపిఈడబ్ల్యూఐడిసి ఇంజినీర్ ను ఆదేశించారు. ఏపిఎంఎస్ఐడిసికు సంబంధించి కర్నూల్ మెడికల్ కళాశాలలో ఉన్న గర్ల్స్ హాస్టల్లో టాయిలెట్స్, విండో లను మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపిఎంఎస్ఐడిసి ఈఈ ని ఆదేశించారు.. క్రిటికల్ కేర్ బ్లాక్ కి 1.9 కోట్ల రూపాయల విలువ గల ఆక్సిజన్ పైప్లైన్ కి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్బారాయుడు , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఈ ఇంద్ర, ఈఈ చిరంజీవులు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలి

**తాగునీరు, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలి**
**అంగన్వాడీ లు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సంక్షేమ వసతిగృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇరిగేషన్ అంశాలకు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చేలా సంక్షేమ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా మెనూ ప్రకారం నాణ్యత కలిగినభోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అలాగే హాస్టల్ మొత్తం పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉండాలన్నారు.. హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల మంచిగా ప్రవర్తించాలని, ఈ అంశంలో వార్డెన్ లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సౌకర్యం ఉండేలా చూసుకోవాలని, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే, తన దృష్టికి తీసుకువస్తే



మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి లో వార్డెన్లతో మాట్లాడారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.టేక్ హోమ్ రేషన్ ద్వారా ఇచ్చే పౌష్టికాహారం నాణ్యతతో ఉండేలా చూసుకోవాలన్నారు.. అంగన్వాడీ లకు సరఫరా చేసే పాలు, గుడ్లు, బాలామృతం తీసుకునే సమయంలో పరిశీలించి తీసుకోవాలని సిడిపిఓ లను ఆదేశించారు.సమయానికి అంగన్వాడీ కేంద్రాలను తెరవాలన్నారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లిదండ్రుల నుంచి మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చూసుకోవాలన్నారు.ఇరిగేషన్ కు సంబంధించి వ్యవసాయానికి సక్రమంగా సాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ లకు సూచించారు.టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, హంద్రీ నీవా ఎస్ ఈ పాండురంగయ్య, ఐసిడిఎస్ పిడి విజయ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, బిసి సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్, వార్డెన్ లు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో నేరాల నియంత్రణ

**నేర నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలి**
**మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలి**
**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి**
**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థుల ను గుర్తించేందుకు సాంకేతికతను వినియోగించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్బంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ రెండు గ్రామాలలో పర్యటించాలన్నారు. సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సచివాలయ గ్రామ, వార్డు మహిళా పోలీసులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. పోలీసుశాఖ గౌరవం పెంచేలా గట్టిగా పని చేయాలన్నారు. దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీలు పెంచాలన్నారు. కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయాలన్నారు.కేసుల దర్యాప్తులలో నాట్ గ్రిడ్ సాంకేతికతను వినియోగించాలన్నారు. పోక్సో కేసులలో ఖచ్చితంగా 60 రోజులలోపు ఛార్జ్ షీట్ వేయాలన్నారు. పోక్సో కేసులలో ఛార్జ్ షీట్ లు వేయకుండా అలసత్వం వహిస్తే ఛార్జ్ మెమోలు జారీ చేస్తామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్,










ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల కేసులు, ఎస్సీ , ఎస్టీ కేసులు, ప్రాపర్టీ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. కేసులను చేధించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , దుర్గా ప్రసాద్, హేమలత, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# జిల్లాలోని అర్హులైన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస్ఐ, ఈపిఎఫ్ ప్రయోజనాలు అందించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 22 (శ్రీచక్ర): జిల్లాలోని అర్హులైన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు వారి యాజమాన్యాలు ఈఎస్ఐ, ఈపిఎఫ్ ప్రయోజనాలు అందించాలి, ఈపిఎఫ్ లో భాగంగా ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకం కింద కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను చేర్చుకొని వారికి ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను ఈఎస్ఐ, ఈపిఎఫ్ , ఈపిఎఫ్ కింద ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకాల కింద నమోదుకు సంబంధించి కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ యాజమాన్యాలు, సంస్థలు బాధ్యతాయుతంగా తమ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులను తప్పనిసరిగా సంబంధిత పథకాల కింద నమోదు చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఈఎస్ఐ, ఈపిఎఫ్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకాల కింద కార్మికుల నమోదు కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రైవేట్ ఉద్యోగులకు, కార్మికులకు సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు, ఉపాధి భరోసా కల్పించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈఎస్ఐ, ఈపిఎఫ్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాల ద్వారా కార్మికులు పొందే ప్రయోజనాలపై సంస్థల ప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించాలని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఏ ఒక్క అర్హుడైన కార్మికుడు కూడా ఈ పథకాల పరిధి నుంచి మిగలకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఉపాధి కల్పన అధికారి దీప్తి, డిఈఓ సుధాకర్, ఈపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మధుసూదన్ రావు, ఈఎస్ఐ అధికారి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోలంకలో ఉచిత దంతవైద్య శిబిరం




కాజులూరు, జనవరి 22(శ్రీచక్ర)శుక్రవారం ఉదయం కోలంక సొసైటి ఆవరణలో ద్రాక్షారామంకు చెందిన భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత డా క్రాంతి కుమార్ చే మెగా దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహానాయుడు తెలియజేశారు. ఈమేరకు ఆయన గురువారం స్థానిక విలేఖరులకు తెలిపారు. కార్యక్రమంలో దంత సంరక్షణపై అవగాన కల్పించడం తో పాటు ఉచిత దంత పరీక్షలు, అవసరమైన మందులు అందించడవే లక్ష్యంగా శిబిరం నిర్వహించనున్నట్లు చైర్మన్ వెంకట నరసింహ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంత నిపుణులు, వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరంలో ఉచిత దీంతో వైద్య సేవలు అందించనున్నారు. కావున రైతులు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ఉచిత మెగా డెంటల్ క్యాంప్ విజయవంతం చేయాలని కోరారు .

## దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేసిన మంత్రి సుభాష్ తండ్రి సత్యం.



రామచంద్రపురం, జనవరి 22( శ్రీచక్ర)కె గంగవరం మండలం తామరపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్‌ను మంత్రి సుభాష్ తండ్రి సత్యం చేతుల మీదుగా రామచంద్రపురంలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదివ్యాంగులు సమాజంలో స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే నిజమైన సామాజిక బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలి అని అన్నారు. మూడు చక్రాల సైకిల్ అందుకోవడం ద్వారా దివ్యాంగురాలు తన రోజువారీ పనులను సులభంగా నిర్వహించగలుగుతుందని, స్వావలంబన దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## నేడు గొల్లపాలెంలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ.లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు.



కాజులూరు, జనవరి 22(శ్రీచక్ర)రాష్ట్ర మంత్రి నరా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండలం గొల్లపాలెంలో పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లుగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తన ఇంటివద్ద మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా దుప్పట్లు మరియు చీరలు పేదవారికి పంపిణి కార్యక్రమం తోపాటు భోజన వసతి కల్పించనున్నట్లు వీర్రాజు చౌదరి తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యాక్రమానికి మండల పరిదిలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు అందరూ తప్పనిసరిగా రావాలని వీర్రాజు చౌదరి ఈసంధర్బంగా విజ్ఞప్తి చేశారు

## రూ.60లక్షలతో మాణిక్యాంబ అమ్మవారి గర్భాలయంలో బంగారు తాపడం.310 గ్రాములు బంగారం,150 గ్రాములు వెండి,95 కేజీల రాగి వినియోగం

రామచంద్రపురం, జనవరి 22( శ్రీచక్ర)ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారి గర్భాలయంలో స్తంభాలు, తలుపులకు రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మంచం ఆంజనేయమూర్తి, చిరంజీవి వెంకట సత్య రామ దంపతులు బహుకరించి నట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గా భవాని తెలియజేసారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ద్రాక్షారామం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 12వ శక్తిపీఠమైన శ్రీ మాణిక్యాంబ అమ్మవారి సన్నిధిలో రాగిపై బంగారు రేకు తాపడంతో బంగారు వాకిలిగా వెంకటాయపాలెంకు చెందిన వీరు సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 310 గ్రాముల బంగారం 150 గ్రాములు వెండి 95 కేజీల రాగితో రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ స్వర్ణకారుకారులు ఎం అశోక్ సుందరంగా తీర్చిదిద్ది తయారు చేసినట్లు పేర్కొన్నారు.



# గ్రామాల్లో మారుమూల రహదారులకు మహర్దశ!

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్**
**కోటి 1.79 లక్షలతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**







కాజులూరు, జనవరి 22 (శ్రీచక్ర)కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో సైతం రహదారులకు మహర్దశ పట్టిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వానసతో నుభాష్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారంరామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలంలో పల్లె వెలుగు 2.0, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన రూ.1.79 కోట్ల భారీ నిధులతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన 19 నెలల కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి చేశామని, రానున్న పుష్కరాలకు మరో 130 కోట్లతో ప్రతిపాదనలు పంపమన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి. పల్లెల్లో పటిష్టమైన రహదారులు ఉంటేనే రైతు, కార్మికుడు, సామాన్యుడు నేరుగా లాభపడతాడని అన్నారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాజులూరు మండలంలోని తనుకువాడలో రెండు రోడ్డు పనులకు రూ. 43 లక్షలు, శలపాక గ్రామంలో రోడ్డుకు రూ. 10.5 లక్షలు, గొల్లపాలెంలోని రెండు పనులకు రూ. 22.50 లక్షలు, ఆర్య వటవంలో మూడు పనులకు రూ. 50.05 లక్షలు, పెనుమళ్ళ లో 2 పనులకు గానూ రూ. 22 లక్షలు, తనుమళ్ళ లో రోడ్డు కి రూ. 11 లక్షలు ఆంద్రంగిలో రెండు రోడ్డు పనులకు రూ. 20.50 లక్షలు మొత్తంగా ఒక కోటి 79 లక్షల 60 వేలుతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని రహదారులను సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి ఈసంధర్భంగా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని తీసుకొస్తోంది అని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పడతాయని, రానున్న రోజుల్లో కాజులూరు మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, పంచాయతీ రాజ్ జె ఈ భవాని శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ రాజేంద్ర, ఆ డబ్బులు ఇస్ జేఈ స్వరూప, కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, డిసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాలు.28 నుంచి ప్రారంభం అందరూ ఆహ్వానితులే.కార్యనిర్వహణాధికారిణి దుర్గా భవాని





రామచంద్రపురం, జనవరి 22( శ్రీచక్ర)పంచరామ క్షేత్రాలలో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మహా మహిమాన్వితమైన శైవ క్షేత్రం అయినటువంటి ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవములు ఈనెల అనగా 28 వతేది బుధవారం నుండి ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడును న్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారిణి అల్లు దుర్గా భవాని తెలియజేసారు. ఈమేరకు గురువారం సాయంత్రం ద్రాక్షారామంలో స్థానిక విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 28 వ తారీఖున రాత్రి రోహిణి నక్షత్ర యుక్త సింహాళగ్న మందు 10:17 ని.లకు సుముహూర్తమును పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించినారని అలాగే 30 వ తారీఖున సదస్యం 31 వ తేదీన రథోత్సవం 1 వ తేదిన త్రిశూల చక్ర స్నానములు 2 వ తారీఖున తెప్పోత్సవం 3వ తేదీన పుష్పోత్సవం కార్యక్రమములు నిర్వహించబడనున్నట్లు తెలియజేశారు . ఈసందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవానికీ అందరికీ ఆహ్వానితులేనని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు జుత్తుక శ్రీకాంత్ శర్మ, జుత్తుక చిన్నా,కల్లేపల్లి శ్రీనివాస్ శర్మ,మద్దిరాల రాజకుమార్ శర్మ, కల్లేపల్లి గణేష్ శర్మ, ఆలయ బ్రహ్మ దేవులపల్లి ఫణి రామకృష్ణ , వేద పండితులు సామంచి రామ జోగి రాజేశ్వర శాస్త్రి , ఇంద్రకంటి రామారావు శర్మ ,వైదిక సిబ్బంది తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో ఈనారి సిఆర్పిల శిక్షణ కార్యాలయం





మార్కాపురం జనవరి 22 (శ్రీ చక్ర)మార్కాపురం మండలంలోని ఎస్సీ బీసీ కాలనీలో గల వెలుగు కార్యాలయం నందు ఏటీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఈనారి సిఆర్పిల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జీవనోపాదుల వారు దర్శనం దానం గారు పాల్గొని మహిళా సంఘ సభ్యుల యొక్క ప్రతినెల జరగవలసిన సమావేశాలు గ్రామ సంఘ సమావేశాలు ప్రతినెలా సక్రమంగా నిర్వహించుకుని ప్రతి సంఘ సభ్యురాలికి మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి సభ్యురాలు యొక్క వ్యక్తిగత వివరాలు సభ్యురాలు యొక్క పొదుపులు సభ్యురాలు పొందిన వివిధ రకాల అప్పుల వివరాలు ఇప్పటివరకు సభ్యురాలు చెల్లించిన రుణ చెల్లింపుల వివరాలు సమావేశంలో చర్చించి సంఘ తీర్మాలలో పొందుపరిచి ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఈ డేటాను ప్రతి నెల పూర్తి చేయవలసిన బాధ్యత ఈనారి సిఆర్పిలదని వాస్తవమైన వివరాలను పొందుపరచాలని అదేవిధంగా రుణాలు పొందిన ప్రతి సభ్యురాలు జీవనోపాదుల కొరకు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వారికి పూర్తి అవగాహన కల్పించాలని వారికి అన్ని విధాలా సహకారాన్ని అందించి సంఘాల అభివృద్ధి సంఘ సభ్యుల యొక్క ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామ సంఘం వివో ఏలు సిఆర్పిలు జీవనోపాదుల వారు ఈనారీలు చక్కగా పనిచేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల వెలుగు ఏపిఎం పిచ్చయ్య సీసీలు రామగోపాల్ రెడ్డి వెంకటేశ్వర్లు నాగయ్య వివోఏలు ఈ నారీ సిఆర్పిలు పాల్గొన్నారు

## విద్యా వికాస సేవాసమితి ఆధ్వర్యంలో రామాయణం పోటీ పరీక్షలు



మార్కాపురం జనవరి 22 (శ్రీ చక్ర)మార్కాపురం విద్య వికాస సేవ సమితి వారి సహకారంతో విద్యార్థులకు రామాయణం పోటీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా.దుర్గ వాహిని ప్రముఖ.గోళ్ళ అపర్ణ మాట్లాడుతూ.రామాయణం మనందరికీ ఆదర్శం వాటిలోని విలువలు మన జాతి ప్రగతికి ఆధారం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఉపకరణం వీటిని విద్యార్థుల్లోనే వారికి ఆ విలువల పట్ల అధ్యయనం జరగాలని రామాయణ పరీక్షలను విశ్వహిందూ పరిషత్ విద్యావికాస సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని. ఈ సంవత్సరం 22.1.2026 గురువారం అయోధ్య రామ మందిరం నిర్మాణం జరిగిన రోజు కనుక ఈరోజు రామాయణ పరీక్షలు పెట్టడం జరిగింది. అని వివేకానంద స్కూల్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లికార్జున్ స్కూల్ కమిటీ మెంబర్స్.మరియు.ఉపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో ఈ పోటీలను పరీక్షలు నిర్వహించడం జరిగింది

# రజకులపై.దాడులు.పెరుగుతున్నాయి..ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలి

**మాజీ రజక ఫెడరేషన్ డైరెక్టర్ కనిగిరి బాల వెంకటరమణ డిమాండ్**

మార్కాపురం జనవరి 22 (శ్రీ చక్ర)మార్కాపురం, జనవరి 22,రాష్ట్రంలో రజకులపై ఇటీవలి కాలంలోదాడులుపెరిగిపోతున్నాయని, బలహీన వర్గాలకు చెందిన రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాల్సిన అత్యవసర అవసరం ఉందని మాజీ రజక ఫెడరేషన్ డైరెక్టర్, సీనియర్ రజక సంఘ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పామూరు మండలం బొట్లగూడూరు గ్రామంలో రజక యువకుడు చీమలదిన్నె మహర్షిపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ మార్కాపురం పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్న ప్రమాదాన్ని సాకుగా చేసుకుని రజక యువకుడిని నడిరోడ్డులో ఇనుప స్తంభానికి కట్టేసి చిత్రహింసలకు గురిచేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యగా ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో రజకులపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రజకులకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ రజక సంఘ నాయకులు సురభి లక్ష్మయ్య, పోలిశెట్టి తిరుపతయ్య, టి. సుబ్రహ్మణ్యం, పగడాల నారాయణ, సురభి తదితరులు పాల్గొన్నారు.



## అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు



విజయవాడ, జనవరి 22,ఏపీ రాజధాని గా అమరావతి ని ప్రకటించి పదేళ్లు దాటిపోయింది. ఇంతవరకూ ఇండిపెండెన్స్ డే గానీ రిపబ్లిక్ డే కానీ ఇక్కడ జరుపలేదు. రెండోసారి కూటమి అధికారం లోకి వచ్చాక అమరావతి లో ఆగస్టు 15, జనవరి 26 వంటి వేడుకలను జరుపాలని ట్రై చేసినా అక్కడ రోడ్లు, సరైన గ్రౌండ్ ఏర్పడక పోవడం తో సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ యాంగిల్ లో కూడా ఆలోచించి ఇంతవరకూ అలాంటి నిర్ణయం తీసుకోలేదు ప్రభుత్వం. అయితే ఇప్పుడు ఆ సమస్య చాలా వరకూ తీరిపోవడం తో సీడ్ యాక్సిస్ రోడ్డు ను సమీపంలో రిపబ్లిక్ డే కోసం ఒక గ్రౌండ్ ని రెడీ చేశారు.అమరావతి లో క్రొత్తగా నిర్మించిన ఎమ్ ల ప్లాట్స్,, ఓఎం అపార్ట్మెంట్ ల మధ్యలో సీడ్ యాక్సిస్ రోడ్డు నుండి ఏపీ హై కోర్ట్ కు వెళ్లే రోడ్డు లో 22 ఎకరాల గ్రౌండ్ ని రిపబ్లిక్ డే పెరేడ్ కోసం ఎంపిక చేశారు. గత కొన్ని రోజులుగా అ గ్రౌండ్ ని చదును చేసి టెంట్స్ వేసి పెరేడ్ కి అనుకూలంగా బాట వేసారు. ఇప్పటికే ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం పోలీసులు, స్కౌట్స్, ఔఅఅ కేడెట్స్ రిపబ్లిక్ డే డ్రిల్ రిహార్సల్ చేస్తున్నారు. జనవరి 26 వ తేదీన రాష్ట్రాన్ని ఉద్దేశించి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించే వేదిక కూడా రెడీ అయిపోయింది.రిపబ్లిక్ డే అంటే గుర్తు వచ్చేది వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు. ఈసారి దాదాపు 30 శకటాలు ఏపీ రిపబ్లిక్ డే లో పాల్గొన బోతున్నాయి. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు " స్వర్ణ ఆంధ్ర మిషన్ 2047 " కోసం ప్రవేశ పెట్టిన 10 సూత్రాలను ప్రతిబింబించేలా ఈ శకటాల తయారీ ని పర్యవేక్షిస్తోంది ఏపీ సమాచార శాఖ. పేదరిక నిర్మూలన,ఉద్యోగ కల్పనడ నైపుణ్య అభివృద్ధి, నీటి భద్రత, అగ్రికల్చర్ ఉ అగ్రిటెక్ వంటి 10 అంశాలతో శకటాలు ఈ రిపబ్లిక్ డే కి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. 26.01.26 తేదీ నుండి రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి కార్యక్రమాలు అన్నీ ఇకపై అమరావతి లోనే జరుగబోతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. దీనితో ఇన్నాళ్ళు ఇలాంటి వేడుకలకు వేదిక అయిన విజయవాడ లోని ఇందిరాగాంధీ స్టేడియం ఇకపై ఆ రకం కళను కోల్పోనుందిఅయితే ఏపీ రాజధాని అమరావతి లోనే ఇకపై రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి వేడుకలు జరుగుతుండడం తమకు ఎంతో గర్వకారణం గా ఉందని అమరావతి రైతులు చెబుతున్నారు. ఈ రిపబ్లిక్ వేడుకల నేపథ్యంలో అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్డు లో భద్రతను పెంచారు.

# బస్సు యాత్రపై జగన్ కొత్త రాజకీయ వ్యూహం..

గుంటూరు, జనవరి 22, వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ వ్యూహంలో కీలక మార్పులు చేయబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా మళ్లీ ప్రజల్లోకి వెళ్తానని, మరోసారి పాదయాత్ర చేపడతానని గత ఏడాది జులైలో జగన్ స్వయంగా ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిర్ణయాన్ని ఆయన పునరాలోచన చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో 2019 ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగన్‌కు భారీ విజయమే దక్కింది. కానీ ఈసారి అదే ఫార్ములాను కొనసాగించాలా? లేదా కొత్త మార్గం ఎంచుకోవాలా? అన్న అంశంపై ఆయన ఆలోచిస్తున్నట్లు టాక్ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో ఇప్పుడే పాదయాత్ర ప్రారంభించడం వ్యూహపరంగా సరైనదా? అన్న ప్రశ్న వైసీపీలో చర్చకు వచ్చింది. ఒకవైపు పాదయాత్ర చేస్తే ప్రజల్లో నిరంతరం ఉండొచ్చు. మరోవైపు అంత సుదీర్ఘ కాలం అదే విధానంలో కొనసాగడం కష్టమేనని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన ప్రణాళికను మార్చుకున్నారని సమాచారం. పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టి తక్కువ సమయంలోనే రాష్ట్రం అంతా పర్యటించాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు.వైసీపీ వర్గాల ప్రకారం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పూర్తిగా కొనసాగించడం లేదని ప్రజల్లో అసంతృప్తి ఉందని పార్టీ అంచనా వేస్తోంది. ఇలాంటి సమయంలో ప్రజల మధ్యకు వెళ్లడం వల్ల పార్టీకి మళ్లీ ఊపు వస్తుందని భావిస్తున్నారు. అయితే పాదయాత్ర లాంటి దీర్ఘకాలిక కార్యక్రమం కంటే, బస్సు యాత్ర ద్వారా ప్రతి జిల్లా, ప్రతి మారుమూల ప్రాంతాన్ని త్వరగా కవర్ చేయొచ్చన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు.ఈ ఏడాది మొత్తాన్ని బస్సు యాత్రకే కేటాయించి, గ్రామ స్థాయి వరకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారని సమాచారం. ఇందుకోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పార్టీ నేతలకు సూచనలు ఇచ్చినట్లు కథనాలు వస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆరంభంలోనే జిల్లాల పర్యటనలు ఉంటాయని వైసీపీ ప్రకటించింది. కానీ అధినేత పాదయాత్ర చేస్తానన్న ప్రకటనతో కార్యకర్తలు అదే ప్రధాన కార్యక్రమంగా భావించారు. ఇప్పుడు బస్సు యాత్ర ప్రతిపాదన తెరపైకి రావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ పెద్దగా ప్రజల్లోకి రాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆయన బెంగళూరు లో ఎక్కువ సమయం గడపడం,




తాడేపల్లిలో ఉన్నప్పుడు ఎక్కువగా పత్రికా సమావేశాలకే పరిమితమవడం వల్ల పార్టీకి ఆశించిన లాభం దక్కలేదన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం ఏర్పడి కేవలం 19 నెలలే కావడంతో కొంత సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే జగన్ ఇప్పటివరకు వేచి చూశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ జగన్ రాజకీయ ప్రస్థానంలో పాదయాత్రకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 2014 ఓటమి తర్వాత ఆయన చేపట్టిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019లో ఆయనను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. దాదాపు 3,648 కిలోమీటర్ల మేర సాగిన ఆ యాత్ర అప్పట్లో జనంతో జగన్‌ను మమేకం చేసింది. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్నికల ఫలితాల తర్వాత తాను నిత్యం ప్రజల్లోనే ఉంటానని, ప్రతి నెలా జిల్లాల్లో పర్యటిస్తానని జగన్ ప్రకటించినప్పటికీ, గత ఏడాది కాలంగా ఆయన ఎక్కువగా తాడేపల్లి నివాసానికే పరిమితమయ్యారు. వారం వారం బెంగళూరు వెళ్లి వస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన సందర్భాలు తక్కువ. దీంతో ప్రత్యర్థుల నుంచి విమర్శలు రావడమే కాకుండా, పార్టీ కార్యకర్తలు కూడా కొంత డీలా పడ్డారు. ఇప్పుడు జగన్ స్వయంగా పాదయాత్ర ప్రకటన చేయడంతో, గ్రామస్థాయి నేతల్లో మళ్లీ కదలిక వస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభించబోతున్న జగన్ ముందు కొన్ని కీలక సవాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాల్సి ఉంటుంది. ఓటమితో నిరుత్సాహపడి ఇతర పార్టీల వైపు చూస్తున్న నేతలను ఆపి, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ముఖ్యం.మొత్తానికి, జగన్ నిర్ణయం వైసీపీలో ఒక కొత్త ఆశను చిగురింపజేసింది. రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకు పాదయాత్ర వారి రాజకీయ విజయాలకు వెన్నెముకగా నిలిచింది. మరి 2027లో ప్రారంభం కాబోయే ఈ రెండో విడత మహా పాదయాత్ర జగన్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి.ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇక ఆలస్యం చేయకుండా జిల్లాల పర్యటనకు సిద్ధం కావాలని జగన్ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బస్సు యాత్ర నిజమైతే, వైసీపీ రాజకీయాల్లో ఇది మరో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## దూకుడు పెంచిన ఈడీ

విజయవాడ, జనవరి 22,ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక్కసారిగా దూకుడు పెంచడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు ఏదో జరగబోతోందన్న సంకేతాలు ఇస్తున్నాయి. మాజీ ఎంపీ విజయసాయిరెడ్, ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డిలను ఈడీ వరుసగా విచారణకు పిలవడం ఈ కేసులో కీలక మలుపుగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి జైలుకు వెళ్లి రాగా, విజయసాయిరెడ్డి మాత్రం తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకుని అరెస్టు నుంచి తప్పించుకున్నారు. విజయసాయిరెడ్డి ఇటీవల పార్టీ అధినేత జగన్‌కు దూరం జరిగి.. రాజకీయాల నుంచి వైదొలిగారు. వైసీపీకి రాజీనామా చేశారు. సిట్ విచారణలో ఆయన కీలకంగా ఉన్నారని చాలా వివరాలు చెబుతున్నారన్న ప్రచారం ఉంది. నిందితుడిగా ఉన్నప్పటికీ ఆయనన ?సిట్ అరెస్టు చేయలేదు. తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకున్నారు. అదే సమయంలో రాజకీయంగా సైలెంట్ గా లేరు. జగన్ చుట్టూ ఉన్న కోటరీపై బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. అంతర్గతంగా ఆయన సిట్ , ఈడీ అధికారులకు కీలక సమాచారం అందిస్తున్నట్లు వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు విజయసాయిరెడ్డి అప్రూవర్ గా మారుతున్నారని.. భావిస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలన్నీ చూసుకున్న వ్యక్తిగా విజయసాయిరెడ్డి ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో అత్యంత కీలకం కానుంది.ఇప్పటికే జైలు నుంచి బయటకు వచ్చిన మిథున్ రెడ్డిని ఈడీ మళ్ళీ విచారించడం వెనుక బలమైన ఆర్థిక లావాదేవీల ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం కంపెనీల నుంచి వచ్చిన ముడుపులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి ఖాతాల్లోకి చేరాయి? అన్న అంశాలపై ఈడీ ఆరా తీస్తోంది. విజయసాయిరెడ్డి సహకారం అందిస్తున్నందున ఆయన ఇచ్చిన సమాచారాన్ని మిథున్ రెడ్డి ముందు ఉంచి ఈడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు కీలక నేతల విచారణ పూర్తయిన తర్వాత, ఈ కేసు నేరుగా పార్టీ అత్యున్నత నాయకత్వం చుట్టూ ముసురుకునే అవకాశం ఉంది.ఒకవైపు విజయసాయిరెడ్డి తిరుగుబావుటా ఎగురవేయడం, మరోవైపు దర్యాప్తు సంస్థల వేగం పెరగడం జగన్ కోటరీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వీరిద్దరి విచారణ తర్వాత మరికొన్ని కీలక అరెస్టులు ఉండవచ్చని లేదా విదేశీ నిధులకు సంబంధించిన ఆధారాలు బయటపడవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద ఏపీ లిక్కర్ స్కామ్ ఇప్పుడు కేవలం అవినీతి కేసుగా కాకుండా, వైసీపీ, జగన్ రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేసే దిశగా సాగుతోందని ఆ పార్టీ వర్గాలు ఆందోళనతో ఉన్నాయి.

# ముంబై తరహాలో విశాఖ...

విశాఖపట్టణం, జనవరి 22, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ముంబై తరహాలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఏపీ నుంచి అధికారుల బృందం ముంబైలో పర్యటించింది. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ విధానాలను అధ్యయనం చేసింది. ఆ విధానాలను ఇక్కడ అమలు చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం రూపురేఖలు త్వరలోనే మారిపోనున్నాయి. ముంబై తరహాలో విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నేషనల్ గ్రోత్ హబ్‌లో భాగంగా, విశాఖపట్నాన్ని గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం ముంబైలో విజవంతమైన సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ తరహా విధానాలను ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.మరోవైపు విశాఖ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద.. కైలాసగిరి, భీమిలి మధ్య బే సిటీని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. విశాఖపట్నం 2.0ను భోగాపురం విమానాశ్రయం వరకు విస్తరించాలని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం చుట్టూ ఏరోసిటీ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి.. ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం జనవరి 12, 13 తేదీలలో పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేయడానికి ముంబైని సందర్శించింది. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ల్యాండ్ మానిటైజేషన్, ఈూఎ ప్రీమియంల ద్వారా నిధులు ఎలా సమకూర్చుకోవాలో వీరు అధ్యయనం



చేశారు.ఈ సందర్శనలో భాగంగా సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆర్థికంగా స్వయం సమృద్ధిని ఎలా సాధించాయనే దానిపై అధ్యయనం జరిపారు. అలాగే ప్రతిపాదిత భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ 2.0 ప్రాజెక్టులకు బెంచ్‌మార్క్‌లుగా నవీ ముంబై, (నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ఇన్‌ఫ్లుయెన్స్ నోటిఫైడ్ ఏరియా) నమూనాలను అధ్యయనం చేశారు. మరోవైపు ప్రస్తుతం దాదాపు రూ. 14,000 కోట్ల వార్షిక బడ్జెట్‌తో పనిచేస్తుంది, ఎక్కువగా భూమి, రియల్ ఎస్టేట్ ఆధారిత ఆదాయాల ద్వారా నిధులు సమకూరుస్తుంది.మరోవైపు నీతి ఆయోగ్ ఇటీవల డెవలపింగ్ విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ యాజ్ గ్లోబల్ ఎకనమిక్ హబ్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది, ఈ ఎకనమిక్ రీజియన్.. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుంది. నీతి ఆయోగ్ నేషనల్ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ ఎంపిక చేశారు. మరోవైపు ముంబై నుంచి నేర్చుకున్న వాటి ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ వాల్యూ క్యాప్చర్, ల్యాండ్ మానిటైజేషన్ పాలసీలను అనుసరించనుంది. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్ వైజాగ్ 2.0 ఆలోచన చేస్తున్నారు. దక్షిణాన విశాఖపట్నం ఓడరేవు నుంచి ఉత్తరాన భోగాపురం విమానాశ్రయం వరకు 200-250 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నారు. అలాగే వైజాగ్ బే సిటీని 40 చదరపు కిలోమీటర్ల ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా ప్రతిపాదించారు. కైలాసగిరి, భీమిలి మధ్య 25 కి.మీ తీరప్రాంతాన్ని వాటర్‌ఫ్రంట్ నగరంగా మార్చాలని ఆలోచనలు చేస్తున్నారు.మరోవైపు మధురవాడ, కాపులుప్పాడ, ఆనందపురంలోని ఐటీ, డేటా సెంటర్ హబ్‌లు, భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ బే సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా విశాఖ రూపురేఖలు మారుతాయని భావిస్తున్నారు

# టీడీపీ గూటికి పిల్లి...

రాజమండ్రి, జనవరి 22, వైసీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్పార్టీ మారే ఆలోచనతో ఉన్నారా? టిడిపిలో చేరుతారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారా? అందుకే సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారా? త్వరలో ఆయన ఎందుకు చంద్రబాబును కలవనున్నారు? పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. నిన్నటికి నిన్న ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వైసిపి హయాంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. గృహ నిర్మాణంలో భాగంగా కోట్లాది రూపాయలు అప్పట్లో పక్కదారి పట్టించారని ఆరోపణలు చేశారు. మరో నాలుగు నెలలు రాజ్యసభ పదవీకాలం ముగియడం, సొంత పార్టీ నేతలపై బోస్ ఆరోపణలు చేయడంతో.. ఆయన పార్టీ మారుతారని ప్రచారం మొదలైంది.వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు తర్వాత జగన్ వెంట అడుగులు వేశారు సుభాష్ చంద్రబోస్. 2014 ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. 2019 ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ విషయంలో ప్రయోగం చేశారు జగన్. ఆయన సొంత నియోజకవర్గాన్ని కాదని మండపేట టిక్కెట్ ఇచ్చారు. రామచంద్రపురం నుంచి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను రంగంలోకి దించారు. అయితే రామచంద్రపురం నుంచి వేణుగోపాలకృష్ణ గెలిచారు. మండపేట నుంచి సుభాష్ చంద్రబోస్ ఓడిపోయారు. అయితే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు జగన్ బోస్ కు. అలా ఎమ్మెల్సీగా ఉన్న బోస్ ను మంత్రిని కూడా చేశారు. అయితే ఇంతలో మండలిని రద్దు చేయాలని ఆలోచన చేశారు. ఈ క్రమంలోనే బోస్ను రాజ్యసభకు పంపించారు. ఆయన రాజీనామా చేసిన మంత్రి పదవిని చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు ఇచ్చారు. అయితే ఎంపీగా ఉన్న బోస్ కు, మంత్రిగా ఉన్న వేణుగోపాల కృష్ణ మధ్య విభేదాలు నడిచాయి.రాజ్యసభ సభ్యుడిగా ఉండడంతో సుభాష్ చంద్రబోస్ కు మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం చిక్కలేదు. పైగా రామచంద్రపురం నియోజకవర్గ బాధ్యతల విషయంలో ఆయన అసంతృప్తితో ఉన్నారు. మరో ఆరు నెలల్లో రాజ్యసభ పదవి కూడా ఖాళీ కానుంది. ఇప్పుడు ఏదో ఒక పొలిటికల్ ప్లాట్ఫారం కావాలి. అందుకే పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇప్పుడు సౌండ్ చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గృహ నిర్మాణ అవినీతి ఆయనకు గుర్తుకు రాలేదు. ఇప్పుడు అదే అంశాన్ని పట్టుకొని సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబును కలుస్తానని చెబుతున్నారు. తద్వారా టిడిపిలో ఎంట్రీ కి సిద్ధమని సంకేతాలు పంపిస్తున్నారు. మరి తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో ఎలా స్పందిస్తుందో చూడాలి. అటు వైసిపి నాయకత్వం సైతం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

## విశాఖ ఉత్సవ్ కు భారీ ఏర్పాట్లు

విశాఖపట్టణం, జనవరి 22, ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ ఏడాది విశాఖ ఉత్సవ్ ను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. సాగరం నుంచి శిఖరం వరకు అనే ప్రత్యేక థీమ్‌తో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈసారి ఉత్సవాలను కేవలం విశాఖ నగరానికే పరిమితం చేయకుండా, అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కూడా విస్తరించడం విశేషం. మూడు జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 ప్రధాన వేదికలపై 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో ప్రారంభ వేడుకలు ఘనంగా మొదలై, ఫిబ్రవరి 1న అనకాపల్లిలో ముగింపు వేడుకలతో ఈ సంబరాలు ముగుస్తాయి. తీరప్రాంత పర్యాటకం నుంచి మన్యం ప్రాంతపు గిరిజన సంస్కృతి వరకు ప్రతి అంశాన్ని ఈ వేదికలపై ప్రదర్శించనున్నారు. ఈ మెగా ఈవెంట్ ద్వారా సుమారు రూ. 500 కోట్ల మేర ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, అలాగే సుమారు 3000 మంది స్థానిక కళాకారులు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆర్కే బీచ్‌తో పాటు రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లలో డ్రోన్ షోలు, బీచ్ స్పోర్ట్స్, ఫ్లవర్ షో, మిస్ వైజాగ్ వంటి పోటీలు సందర్శకులను కనువిందు చేయనున్నాయి. అరకు, లంబసింగి వంటి ప్రాంతాలలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫ్లవర్ షో , మిస్ వైజాగ్, మిస్టర్ వైజాగ్,వైజాగ్ కల్చర్ టాలెంట్స్, రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, ఫుడ్ కోర్టులు, షాపింగ్ స్టాళ్లు. డ్రోన్ షో, బీచ్ గేమ్స్, బీచ్ రెస్టారెంట్, అడ్వంచర్ స్పోర్ట్స్, బోటు రేసింగ్, స్పీడ్ బోటింగ్, కయాకింగ్, పారామోటరింగ్, కార్నివాల్ వాక్, టెంపుల్ రెప్లిక, వంటల పోటీలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.అటవీ ప్రాంతంలో సైక్లింగ్ పోటీలు, ఫ్లోరీకల్చర్, అమ్యూజ్మెంట్ రైడ్స్, ఫుడ్ కోర్టులు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ స్టాల్స్, కాఫీ ఫెస్టివల్, టాలీవుడ్ నటుల ప్రదర్శనలు, అరకు వ్యాలీ రైడ్స్, కార్నివాల్ వాక్, ట్రైబల్ పెర్ఫామెన్స్, , చేనేత వస్త్రాలు, ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల ప్రదర్శనకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రైవేట్ బస్సులో మంటలు

### ప్రయాణికులు సురక్షితం

పాలకొల్లు,స్థానికుల అప్రమత్తతతో బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. సంబంధిత వివరాలకు వెళితే పాలకొల్లు నుండి హైదరాబాద్ కు కావేరీ ట్రావెల్స్ పేరుతో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం అర్ధరాత్రి బయలుదేరింది బయలుదేరిన కొంతసేపటికి బస్సు రేర్ ఇంజన్లో మంటలు చెల రెగడంతో స్థానికులు గుర్తించి వెంటనే డ్రైవర్ ను అప్రమత్తం చేశారు. కంగారు పడ్డ ప్రయాణికులు బస్సు నుండి దిగి భయంతో వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న రవాణా శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని బస్సులో ప్రయాణికులను మరొక బస్సులో ఎక్కించారు. ఏసి కంప్రెసర్ వద్ద బెల్టు తెగి షార్ట్ సర్క్యూట్ తో మంటలు వచ్చాయని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదం ఏమి జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మహిళలకంటే పురుషులు ఎత్తు ఎందుకు ఉంటారో తెలుసా..?



సాధారణంగా మహిళల కంటే పురుషులు ఎందుకు ఎత్తు ఉంటారనే విషయం అందరికి తెలిసిందే. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గమనించిన ఒక సాంప్రదాయక లైంగిక ద్విరూపత. ఈ వ్యత్యాసం జన్యుపరమైన కారకాలు, హార్మోన్ల ప్రభావం మరియు పోషణ వంటి అనేక అంశాల కారణంగా ఏర్పడుతుంది.పురుషుల్లో టెస్టోస్టిరోన్ అనే హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను కొంతవరకు నియంత్రిస్తుంది.ఎత్తు పెరుగుదలలో జన్యువుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రుల ఎత్తు, కుటుంబ చరిత్ర వంటివి ఎత్తును నిర్ణయించడంలో పాత్ర వహిస్తాయి.ఆరోగ్యకరమైన ఆహారం, ముఖ్యంగా కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎముకల పెరుగుదలకు అవసరం.క్రమమైన వ్యాయామం ఎముకలను బలపరుస్తుంది మరియు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అయితే ఇది ఒక సాధారణీకరణ మాత్రమే. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? అయినప్పటికీ, ఈ సాధారణీకరణ అన్ని మహిళలు మరియు అన్ని మగవారికి వర్తించదు. అంటే కొంతమంది మహిళలు కొంతమంది పురుషుల కంటే ఎత్తుగా ఉండవచ్చు. ఇది జన్యుపరమైన వైవిధ్యాలు, జీవనశైలి మరియు ఆరోగ్య పరిస్థితుల వంటి అనేక కారకాల వల్ల సంభవిస్తుంది.ఎత్తు మన జీవితకాలంలో మారుతూ ఉంటుంది. బాల్యంలో వేగంగా పెరుగుదల జరుగుతుంది, కానీ యుక్తవయసులో పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. వృద్ధాప్యంలో ఎముకలు కుంచించుకోవడం వల్ల ఎత్తు తగ్గుతుంది. మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి వ్యక్తి నుండి జన్యువులు, పోషణ, జీవనశైలి వంటి అనేక కారణాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎత్తు ఒకరి విలువను నిర్ణయించదు. ఎత్తు కంటే ఆరోగ్యం, తెలివితేటలు, మంచితనం వంటి గుణాలు ఎంతో ముఖ్యమైనవి.మహిళలకంటే పురుషులు సాధారణంగా ఎత్తుగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, ప్రతి వ్యక్తి వేరు మరియు అనేక అంశాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.

# పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!



పెదవులు మన ముఖానికి అందాన్ని ఇచ్చే అవయవాలే కాదు, మన ఆరోగ్యం గురించి కూడా చాలా చెబుతాయి. సాధారణంగా ఆరోగ్యకరమైన పెదవులు మృదువుగా, గులాబీ రంగులో ఉంటాయి. అయితే, పెదవుల రంగులో మార్పులు చోటుచేసు కోవడం, కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండొచ్చు. పెదవుల రంగును గమనించడం ద్వారా శరీరంలో జరుగుతున్న మార్పులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. 1. పెదవుల రంగు ఫ్లగా ఉండడం: పెదవులు ఎర్రగా కాకుండా తెల్లగా కనిపించడం శరీరంలో ఆరోగ్య సమస్యల సూచనగా ఉంటుంది. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) ఉన్న వారిలో ఈ పరిస్థితి కనిపించవచ్చు. రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయులు తగ్గినప్పుడు, శరీరం లో ఆమ్లజనక పంపిణీ తగ్గి, పెదవులు తెల్లగా మారతాయి. ఇది శరీరానికి తగిన పోషకాలు అందటం లేదనేది స్పష్టంగా సూచిస్తుంది. జీవితంలో అతన్ని ఎప్పటికీ వదులుకోను: సమంత షాకింగ్ కామెంట్స్ 2. నీలం లేదా ఊదా రంగు పెదవులు: పెదవులు నీలం లేదా ఊదా రంగులోకి మారడం సిర్యానోసిస్ అనే సమస్యకు సంకే తం. ఇది రక్తంలో ఆమ్లజనక స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చోటుచేసుకుంటుంది. గుండె, ఊపిరి తిత్తుల సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు లేదా రక్తప్రసరణలో ఆటంకం ఉన్నప్పుడు ఈ పరిస్థితి కనిపించవచ్చు. ఇది అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉన్న పరిస్థితిగా పరిగణించబడుతుంది. 3. ముదురు ఎర్రగా లేదా బూడిద రంగులో పెదవులు: ముదురు ఎర్ర లేదా బూడిద రంగు పెదవులు డీహైడ్రేషన్‌కు లేదా శరీర వేడి ఎక్కువగా ఉన్న సంకేతం కావొచ్చు. శరీరంలో తగిన మోతాదులో నీరు లేకపోతే, పెదవులు పొడిబారటమే కాకుండా రంగు మారుతాయి. అలాగే, ఇది బ్లడ్ ప్రెజర్ అసమతుల్యతకు కూడా సంకేతం కావొచ్చు.4. ముదురు నల్లని చారలు: పెదవుల మీద ముదురు నల్లని చారలు ఉంటే, అది పొడిచర్మం లేదా అధిక సూర్యరశ్మి కారణంగా తలెత్తే చర్మ సమస్యల సూచన కావొచ్చు. అలాగే, ఇది కొంతమంది కోసం మెలనిన్ ఉత్పత్తి ఎక్కువగా ఉండే పరిస్థితి కావొచ్చు. కొన్నిసార్లు ఇది హార్మోనల్ మార్పులకు సంబంధించిన సమస్యలను కూడా సూచించవచ్చు. “పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి” 5. పసుపు రంగు పెదవులు: పెదవులు పసుపు రంగులోకి మారడం యకృత్తు సమస్యలకు సంకేతం కావొచ్చు. జాండిస్ వల్ల ఇది జరుగుతుంది, ఇది బైలిరుబిన్ స్థాయిలు శరీరంలో అధికంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఇది వెంటనే వైద్య సలహా అవసరం ఉన్న పరిస్థితి. 6. గులాబీ కన్నా ముదురు ఎరుపు: పెదవులు మామూలు గులాబీ కన్నా ఎక్కువ ఎర్రగా కనిపిస్తే, అది హైపర్ బ్లడ్ ఫ్లో లేదా శరీరంలో వేడి అధికంగా ఉన్న సంకేతం కావొచ్చు. ముఖ్యంగా శరీరంలో చక్రవాత సంబంధిత మార్పుల సంకేతంగా కూడా ఇది ఉండవచ్చు. పెదవుల రంగు మారడానికి కారణాలు: “రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?” శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, రంగు మారడం జరుగుతుంది. శరీరంలో రక్తం తక్కువగా ఉండటం వల్ల పెదవులు లేతగా లేదా తెల్లగా మారవచ్చు. విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్ల లోపం కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తుంది.సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, వాపు రావచ్చు. ధూమపానం పెదవుల రంగును మార్చి, నల్లగా మార్చడానికి కారణమవుతుంది. కొన్ని రకాల మందులు పెదవుల రంగును మార్చవచ్చు. అంతే కాకుండా కొన్ని రకాల అంటువ్యాధులు కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహారాలు లేదా పదార్థాలకు అలెర్జీ ఉండటం వల్ల పెదవులు ఉబ్బిపోవచ్చు లేదా ఎర్రగా మారవచ్చు. పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం వల్ల పెదవులు పొడిబారకుండా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం పెదవులకు హాని కలిగిస్తుంది. ఎండ నుండి పెదవులను రక్షించడానికి లిప్ బామ్‌తో పాటు సన్‌స్క్రీన్ కూడా వాడండి. పెదవులు పొడిబారకుండా ఉండటానికి లిప్ బామ్‌ను రోజూ వాడండి. పెదవుల రంగులో ఏదైనా మార్పు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# మద్యం తాగేటప్పుడు స్టఫ్ తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

మద్యం తాగడం అనేది ఈరోజుల్లో చాలా సాధారణమైపోయింది. వీకెండ్ పార్టీలంటూ, పబ్ లంటూ.. ఇలా యువత రకరకాల పేర్లతో పార్టీలు చేసుకుంటూ ఆ పార్టీల్లో మద్యం తీసుకోవడానికి అలవాటుపడుతున్నారు. వారానికోసారేకదా అని ప్రారంభంలో అనుకుంటున్నారు.. తర్వాత అది వ్యసనంగా మారిపోతోంది. కొందరికైతే మద్యం లేకపోతే రోజు గడవదు అని చెప్పొచ్చు. మద్యం తాగేటప్పుడు మధ్యమధ్యలో ఏదో ఒకటి తింటుంటారు. మద్యం రుచి నచ్చకపోవడంవల్ల, అది చేదుగా ఉండటంవల్ల రుచి కోసం ఇలా చేస్తుంటారు. అసలు ఇలా స్టఫ్ తీసుకోవడానికి గల కారణాలేమిటనే విషయాన్ని తెలుసుకుందాం. మంచింగ్‌కు ప్రధాన కారణాలు రుచిని మెరుగుపరచడం... కొంతమందికి మద్యం రుచి నచ్చకపోవచ్చు. ఈ కారణంగా రుచిని మెరుగుపరచడానికి మంచింగ్ చేస్తారు. ఉదాహరణకు బీర్‌తో పాటు చిప్స్ లేదా పప్పులు తింటారు. మద్యం ప్రభావాన్ని వేగంగా అనుభవించడం... కొందరు మంచింగ్ చేయడం వల్ల మద్యం వేగంగా శరీరంలోకి చేరి, మత్తు త్వరగా వస్తుందని భావిస్తారు. కడుపు నిండుగా ఉండేలా చేయడం... ఖాళీ కడుపుతో మద్యం తాగితే త్వరగా మత్తు వచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని నివారించడానికి కొంతమంది మంచింగ్ చేస్తారు. సాంస్కృతిక కారణాలు... కొన్ని సమాజాల్లో మద్యం తాగేటప్పుడు మంచింగ్ చేయడం ఒక సాంస్కృతిక ఆచారంగా ఉంటుంది. ఆకలిని తీర్చడం... కొంతమందికి మద్యం తాగేటప్పుడు ఆకలి వేస్తుంది. దీన్ని తీర్చడానికి మంచింగ్ చేస్తారు. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? మంచింగ్‌కు ఉపయోగించే ఆహారాలు పప్పులు... ఇవి క్రంచీగా ఉండటంతో మద్యం తాగేటప్పుడు మంచి అనుభూతిని కలిగిస్తాయి. పిజ్జా, బర్గర్లు... ఇవి భారీగా ఉండటంతో కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. చాక్లెట్... చాక్లెట్‌లో ఉండే చక్కెర మద్యం యొక్క చేదు రుచిని తగ్గిస్తుంది. పండ్లు, కూరగాయలు... ఇవి ఆరోగ్యకరమైన ఎంపిక.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి మంచింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు కాలేయం దెబ్బతింటుంది... మద్యం తాగడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో పాటు మంచింగ్ చేస్తే ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. బరువు పెరుగుదల... మంచింగ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. దీని వల్ల బరువు పెరుగుతారు. జీర్ణ సమస్యలు... కొన్ని రకాల ఆహారాలు మద్యంతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. హ్యాంగోవర్... మంచింగ్ చేయడం వల్ల హ్యాంగోవర్ సమస్య మరింత తీవ్రమవుతుంది.



# కళ్ళు ఆరోగ్యంగా ఉండాలా? అయితే ఇవి తినండి!



సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతూ చిన్న వయసు నుండి కళ్ళజోళ్ళు వాడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే కంటి ఆరోగ్యం కోసం మంచి ఆహారాలను తీసుకుంటే అటువంటి ఇబ్బందులు లేకుండా కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని డైటీషియన్లు చెబుతున్నారు. మరి కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన ఆహారాల విషయానికి వస్తే.. క్యారెట్లు క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. విటమిన్ ఏ తో కూడి ఉంటుంది. ఇది మన కంటి ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ డైట్ ప్లాన్ లో క్యారెట్ లను చేర్చుకోవడం వల్ల రేచీకటి సమస్య నుంచి బయటపడతారు. దృష్టి సమస్యలు బాగా తగ్గుతాయి. జగన్ సోదరుడికి కూటమి ప్రభుత్వం భారీ గిఫ్ట్..!! చేపలు చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. చేపలు రెటీనా ఆరోగ్యానికి బాగా తోడ్పడతాయి. చేపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. బచ్చలి కూర బచ్చల కూర వంటి ఆకుకూరలలో కంటి ఆరోగ్యానికి మేలు చేసే బోలెడు పోషకాలు ఉంటాయి. లుటీన్ మరియు జియాక్సంతిన్ వంటివి, కెరోటినాయిడ్స్ వంటివి బచ్చలకూరలో ఉండడం వల్ల ఇవి మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్లు కోడిగుడ్లు జింక్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి. జింక్ విటమిన్ ఏ ను కాలేయం నుండి రెటీనాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. కనుక గుడ్లు కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. “చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!” బ్లూ బెర్రీస్ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు బ్లూ బెర్రీస్ ని కూడా తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఒత్తిడిని అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కంటిలోని సున్నితమైన రక్తనాళాలను కాపాడతాయి. మీ ఆహారంలో బ్లూ బెర్రీస్ ను భాగం చేసుకుంటే మంచిది.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి 5 బ్రోకలీ బ్రోకలీ అనేది విటమిన్ సి, లుటిన్,జియాక్సంతిన్ మరియు బీటా కెరోటిన్ యొక్క పోషకాలతో ఇది కంటి ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దృష్టి సంబంధిత సమస్యల ప్రమాదాన్ని బ్రోకలీ తగ్గిస్తుంది. చిలకడదుంపలు చిలకడదుంపలు బీటా కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం. ఇది మన కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిలకడదుంపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాహారం అందించినట్టు అవుతుంది. ఇది కంటి సమస్యలను బాగా తగ్గిస్తుంది. “ హెయిర్ ఫాల్ బాధిస్తుందా? ఈ ఆహారాలతో జుట్టు రాలటం తగ్గుతుంది!” బాదం పప్పు ఇక బాదంపప్పులో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దృష్టిలోపాలు తగ్గి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.




# భారత్‌ను కెలికిన పాకిస్థాన్.. ఎగతాళి చేస్తూ వివాదాస్పద ప్రోమో!

భారత క్రికెట్ జట్టును పాకిస్థాన్ మరోసారి కెలికింది. షేక్ హ్యాండ్ వివాదాన్ని గుర్తు చేస్తూ కవ్వింపులకు దిగింది. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తాజాగా విడుదల చేసిన ప్రోమో నెట్టింట పెద్ద చర్చకు దారి తీసింది. ఈ ప్రోమోలో భారత్‌ను ఎగతాళి చేస్తూ.. వీడియోను రూపొందించింది. భారత్ పేరు ప్రస్తావించకుండా మర్యాద తెలియని మనుషులని ఎద్దేవా చేసింది.ఈ ప్రోమోలో ఒక ఆస్ట్రేలియా పర్యాటకుడు పాకిస్థాన్‌లో పర్యటిస్తూ అక్కడి ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తున్నట్లు చూపించారు. ఈ వీడియో చివర్లో ఆ పర్యాటకుడు టాక్సీ దిగి వెళ్తుండగా.. డ్రైవర్ పిలిచి 'షేక్ హ్యాండ్ ఇవ్వడం మర్చిపోయారు. బహుషా మీరు మా పొరుగు దేశం(భారత్‌లో) పర్యటించి వచ్చినట్లున్నారు.'అని నవ్వుతూ అంటాడు. పాకిస్థానీయులకు ఆతిథ్య మర్యాదాలు తెలుసని, పొరుగు దేశం వారు మర్యాద తెలియని వ్యక్తులని ఈ వీడియో ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు.ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు టీమిండియా ప్లేయర్లు షేక్ హ్యాండ్ ఇవ్వడం లేదు. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ఆటగాళ్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్ 2025 సందర్భంగా పాకిస్థాన్ ఆటగాళ్లకు కరాచలనం ఇవ్వకపోగా.. ఆ దేశానికి చెందిన ఏసీసీ ప్రెసిడెంట్ మోహ్‌సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని కూడా స్వీకరించలేదు.ఈ టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ మూడు సార్లు చిత్తు చేసింది. పాకిస్థాన్ మాత్రం భారత ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐసీసీకి కూడా ఫిర్యాదు చేసింది. కేవలం భారత పురుషుల జట్టే కాకుండా.. భారత మహిళల జట్టు, అండర్-19 జట్లు కూడా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. దాంతో ప్రోమోతో పాకిస్థాన్ బదులిచ్చే ప్రయత్నం చేసింది.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందు పాకిస్థాన్.. ఆస్ట్రేలియాతో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు లాహోర్ వేదికగా మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ నేపథ్యంలో ప్రోమోను విడుదల చేసిన పాకిస్థాన్.. భారత్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఈ ప్రోమోపై భారత నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎక్స్‌ట్రాలే తగ్గించి ఆటపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు.



# మరో జట్టు టైటిల్ గెలవాలని నేను కోరుకోను.. కానీ ఆర్‌సీబీ బాగా ఆడింది: ధోనీ

ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్, టీమిండియా దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభినందనలు తెలిపాడు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీని.. ఓ అభిమాని ఆర్‌సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవడంపై మీ రియాక్షన్ ఏంటని ప్రశ్నించాడు. దీనికి ధోనీ స్పందిస్తూ.. చెన్నై ఆటగాడిగా ఉంటూ మరో జట్టు టైటిల్ గెలవాలని తాను కోరుకోనని బదులిచ్చాడు. ఆర్‌సీబీ బాగా ఆడిందని, ఆ జట్టుకు తన శుభాకాంక్షలని తెలియజేశాడు.'నేను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సభ్యుడిగా ఉంటూ.. మరో జట్టు ఐపీఎల్ టైటిల్ గెలవడాన్ని అసలు ఏ మాత్రం ఊహించుకోలేను. కానీ ఆర్‌సీబీ టైటిల్ కోసం చాలా ఏళ్లు నిరీక్షించింది. వారు బాగా ఆడి తమ కలను నెరవేర్చుకున్నారు.వారికి నా శుభాకాంక్షలు. ఈ విషయాన్ని నేను అప్పుడు కూడా చెప్పాను.కీలకమైన విషయం ఏంటంటే.. మనం ఓ టోర్నీ ఆడుతున్నప్పుడు అందులో మన జట్టే గెలవాలని కోరుకుంటాం. కానీ ప్రతీసారి మనకు అనుకూలంగానే ఫలితాలు రావు. మనం ఊహించనది ఏదైనా జరిగితే.. ప్రత్యర్థి జట్ల నుంచి మనం ఎంతో కొంత నేర్చుకోవచ్చు. ఈ టోర్నీలో ఇది కూడా ఓ కీలకమైన అంశం.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ఐపీఎల్ 2025 ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించిన ఆర్‌సీబీ తమ 18 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేదు. ఆర్‌సీబీ తరఫున కోహ్లీ టాప్ స్కోరర్‌గా నిలవగా.. హజెల్ వుడ్ అత్యధిక వికెట్లు పడగొట్టాడు.ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఆర్‌సీబీ తమ జట్టును మరింత పటిష్టం చేసుకుంది. ఐపీఎల్ 2026 వేలానికి ముందు అవసరం లేని ఆటగాళ్లను వదిలేసిన ఆర్‌సీబీ.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.7 కోట్లకు కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీని కూడా కొనుగోలు చేసి బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసింది.



# అదే కాస్త ఒత్తిడిగా ఉంది: రింకూ సింగ్

జట్టులో నిలకడగా అవకాశాలు రాకపోవడంతో తాను ఒత్తిడికి గురవుతున్నానని టీమిండియా ఫినిషర్ రింకూ సింగ్ అన్నాడు. ప్రతీసారి తనను తాను నిరూపించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. వరుసగా అవకాశాలు ఇస్తే మరింత మెరుగ్గా రాణిస్తానని పరోక్షంగా వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 48 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్(44 నాటౌట్) ఫినిషర్‌గా టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రింకూ సింగ్ టీ20 ప్రపంచకప్ గెలవడమే తమ లక్ష్యమని చెప్పాడు. 'నేను జట్టులోకి వస్తూ పోతూ ఉండటంతో నాపై కొంత ఒత్తిడి ఉంది. నాకు అవకాశం దక్కిన ప్రతీసారి నన్ను నేను నిరూపించుకోవాల్సి వస్తుంది. సింగిల్స్, డబుల్స్ తీస్తూ మధ్య మధ్యలో బౌండరీలు కొట్టాలనేదే నా బ్యాటింగ్ ప్రణాళిక. అలాగే ఆఖరి వరకు ఉండి మ్యాచ్‌ను ముగించాలని అనుకున్నాను. అదే చేశాను. ఇంటెంట్ కొనసాగించాలని గంభీర్ సర్ నాకు చెప్పారు.ఫ్లడ్ లైట్స్ కారణంగా క్యాచ్ చేజారలేదు. నా తప్పిదం వల్లే చేజారింది. దాని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సిరీస్ మాకు చాలా కీలకం. ఇందులో విజయం సాధించాలనుకుంటున్నాం. ఈ ఆత్మవిశ్వాసాన్ని, ఊపును వరల్డ్ కప్ వరకు తీసుకెళ్లి అక్కడ కూడా విజయం సాధించాలన్నదే మా లక్ష్యం.నేను అర్ష్‌దీప్ సింగ్‌తో కలిసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సింగిల్స్ తీయాలని ప్లాన్ చేసుకున్నాం. ఆపై చివరి ఓవర్‌ను నేను ఆడుతానని అతనికి చెప్పాను. 5,6, 7 స్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నా మైండ్ సెట్ ఇలానే ఉంటుంది. అర్ష్‌దీప్ సింగ్ డాట్ బాల్స్ ఆడినప్పుడు నేను ఏం అనలేదు. కదలకుండా క్రీజులో ఉండి సింగిల్ తీసి ఇవ్వమని చెప్పాను. కొన్నిసార్లు డాట్ బాల్స్ వస్తుంటాయి. చివరి రెండు బంతుల్లో బంతిని బలంగా బాదమని చెప్పాను. అతను బౌండరీ కూడా కొట్టాడు. 'అని రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ చేసింది. అభిషేక్ శర్మ(35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 84) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(22 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 32), రింకూ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44 నాటౌట్) మెరుపులు మెరిపించారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకోబ్ డఫీ(2/27), కైల్ జెమీసన్(2/54) రెండేసి వికెట్లు తీయగా.. క్రిస్టియన్ క్లార్క్, ఇష్ సోధి, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీసారు.అనంతరం న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులే చేసి ఓటమిపాలైంది. గ్లేన్ ఫిలిప్స్(40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 78) విధ్వంసకర హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/37), శివమ్ దూబే(2/28) రెండేసి వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలవగా.. రెండో టీ20 శుక్రవారం రాయ్‌పూర్ వేదికగా జరగనుంది.




# రణ్ బీర్ కపూర్ చేతికి ఆర్బీసీ..

ముంబై, జనవరి 22, ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో 10 జట్లు ఉన్నాయి. ఈ 10 జట్లకు అధిపతులుగా కేవలం కార్పొరేట్ దిగ్గజాలు మాత్రమే లేరు. బాలీవుడ్ స్టార్ నటులు కూడా ఐపీఎల్ లో ఆయా జట్లకు అధిపతులుగా కొనసాగుతున్నారు. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు యజమానిగా షారుక్ ఖాన్ కొనసాగుతున్నాడు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టుకు సహజమానిగా ప్రీతి జింటా ఉంది. ఇప్పుడు ఈ జాబితాలో మరో బాలీవుడ్ స్టార్ నటుడు రన్బీర్ కపూర్ చేరిపోయాడు. కపూర్ బెంగళూరు జట్టులో దాదాపు 8 శాతం వాటా కొనుగోలు చేశాడు. ఇందులో రెండు శాతం వాటాను దాదాపు 350 కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేశాడు. మిగతా 6% వాటాను స్టేక్ రూపంలో దక్కించుకున్నాడు. బెంగళూరు జట్టులో వాటాను కొనుగోలు చేయడం ద్వారా.. రన్బీర్ కపూర్ షారుక్ ఖాన్, ప్రీతి జింటా సరసన చేరాడు. బెంగళూరు జట్టు గత సీజన్లో విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. విజేతగా ఆవిర్భవించిన తర్వాత బెంగళూరు జట్టు విలువ అమాంతం పెరిగిపోయింది. బెంగళూరు జట్టును ప్రమోట్ చేస్తున్న కంపెనీ వాటాలను విక్రయించాలని నిర్ణయించుకుంది.గత సీజన్లో విజేతగా నిలిచిన తర్వాత బెంగళూరు జట్టు విలువ భారీగా పెరిగింది. దీపము ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే సామెత తీరుగా బెంగళూరు యాజమాన్యం వ్యవహరించింది. అందువల్లే వాటాలను విక్రయించడం మొదలుపెట్టింది. రన్బీర్ కపూర్ కు క్రికెట్ అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా బెంగళూరు జట్టు అంటే మరింత ఇష్టం. పైగా ఇతడికి, విరాట్ కోహ్లీకి బలమైన సంబంధం ఉంది. అందువల్లే అతడు బెంగళూరు జట్టులో 8 శాతం వాటా కొనుగోలు చేశాడు. ఈ కొనుగోలు వెనక విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈ సీజన్లో బెంగుళూరు జట్టు తరఫున రన్బీర్ కపూర్ ప్రచారం కూడా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.బెంగళూరు జట్టుకు మొదట్లో యజమానిగా విజయ్ మాల్యా వ్యవహరించారు. కొన్ని సంవత్సరాల వరకు బెంగళూరు జట్టును విజయవంతంగా నడిపించారు. ఆ తర్వాత ఆర్థిక అవకతవకులకు పాల్పడిన కేసులు వెలుగులోకి రావడంతో విజయ్ మాల్యా ఒక్కసారిగా బెంగళూరు జట్టుకు దూరం కావలసి వచ్చింది. ఇప్పుడు బెంగళూరు జట్టును ఓ విదేశీ కంపెనీ ప్రమోట్ చేస్తోంది. ఇప్పుడు ఆ జట్టు విలువ పెరిగిపోయిన నేపథ్యంలో వాటాలను విక్రయించడం మొదలుపెట్టింది. ఈ వాటాలలో 8 శాతాన్ని రన్బీర్ కపూర్ కొనుగోలు చేయడం విశేషం.




# వివాదాస్పదంగా ప్రోమో వీడియో.. రెచ్చగొడుతున్న పాక్ క్రికెట్ బోర్డు




ముంబై: పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు పోస్టు చేసిన ఓ ప్రోమో వీడియో వివాదాస్పదంగా మారింది. వరల్డ్‌కప్ ప్రిపరేషన్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు పాక్‌లో పర్యటించనున్నది. ఈ నేపథ్యంలో ఆ రెండు జట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే ఆ సిరీస్‌ను ప్రమోట్ చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు ఓ ప్రోమో వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోలో చివరి సీన్లు వివాదాస్పదంగా ఉన్నాయి. ఆసీస్‌తో సిరీస్ సందర్భంగా ఆ దేశ అభిమాని ఒకరు పాక్‌కు వెళ్తారు. ఆ తర్వాత ఓ కారులో అతను మ్యాచ్ చూసేందుకు వెళ్తాడు. కారు దిగిన తర్వాత ఆ ఆస్ట్రేలియా అభిమాని డ్రైవర్‌కు హ్యాండ్‌షేక్ ఇవ్వకుండానే ముందుకు కదిలిపోతాడు. షేక్‌హ్యాండ్ ఇవ్వడం మరిచిపోయావా, బహుశా పొరుగు దేశం వద్దే ఆగిపోయినట్లు ఉన్నావని ఆ టూరిస్టుతో డ్రైవర్ అంటాడు. ఆ వీడియోలో పాక్ ప్లేయర్ ఆఘా గఆతిథ్యం గురించి వివరిస్తాడు.ఇండియాను టార్గెట్ చేస్తూ ఆ ప్రోమో వీడియోను రూపొందించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పెహల్గామ్ దాడి తర్వాత ఇండియా, పాక్ దేశాల మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ఇరు దేశాల కెప్టెన్లు కరాచలనం చేసుకోలేదు. ఆసియాకప్ టోర్నీలో కెప్టెన్ సూర్య పాక్ క్రికెటర్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. దాదాపు మూడు సందర్భాల్లో రెండు దేశాల మధ్య ఈ పరిస్థితి ఎదురైంది. షేక్‌హ్యాండ్ ఇవ్వలేదని టోర్నీ నుంచి కూడా నిష్క్రమిస్తామని పాక్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆసీస్‌తో సిరీస్ ఉన్న నేపథ్యంలో రూపొందించిన ప్రోమోలో పాక్ ఆ అంశాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేసింది. పాకిస్థాన్ రెచ్చగొట్టే రీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆన్‌లైన్‌లో విమర్శలు వస్తున్నాయి.

# టీమిండియాకు బిగ్ షాక్.. మరో కీలక ప్లేయర్‌కు గాయం!

న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. టీమిండియా వైస్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ చేతి వేల గాయంతో తదుపరి మ్యాచ్‌లు ఆడటంపై సందేహం నెలకొంది. బుధవారం నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అక్షర్ పటేల్ బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు.అతని బౌలింగ్‌లో డారిల్ మిచెల్ భారీ షాట్ కొట్టగా.. తిలక్ వర్మ రిటర్న్ క్యాచ్ అందుకునే ప్రయత్నం చేశాడు. కానీ బంతి అతని ఎడమచేతి చూపుడువేలి చివరికి బలంగా తగిలింది. దాంతో రక్త స్రావమైంది. నొప్పితో విలవిలలాడిన అక్షర్ పటేల్ బౌలింగ్ మధ్యలోనే ఆపేసి ఫిజయోల సాయంతో బయటకు వెళ్లిపోయాడు. అతని స్థానంలో రవి బిష్ణోయ్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డింగ్‌కు వచ్చాడు. అక్షర్ పటేల్ ఓవర్‌లో మిగిలిన మూడు బంతులను అభిషేక్ శర్మ వేసాడు.టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందు వైస్ కెప్టెన్ అయిన అక్షర్ పటేల్ గాయపడటం టీమిండియాకు ఆందోళనగా మారింది. ఇప్పటికే వాషింగ్టన్ సుందర్, తిలక్ వర్మ గాయాలతో జట్టుకు దూరమయ్యారు. తాజాగా అక్షర్ పటేల్ కూడా ఈ జాబితాలో చేరడంతో టీమ్‌మేనేజ్‌మెంట్‌కు పెద్ద టెన్షన్ పట్టుకుంది. అక్షర్ పటేల్ స్థానాన్ని భర్తీ చేసే స్పిన్ ఆల్‌రౌండర్ ఎవరూ లేరు.అయితే ఇప్పటి వరకు బీసీసీఐ నుంచి అక్షర్ గాయంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా స్పందించలేదు. గాయం పెద్దది కాకుంటే అతను తదుపరి మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. ముందస్తు చర్యల్లో భాగంగా తదుపరి మ్యాచ్‌ల నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగల అక్షర్ పటేల్.. టీమిండియాకు కీలకమైన ఆటగాడు. అక్షర్ పటేల్‌కు విశ్రాంతి ఇస్తే అతని స్థానంలో రవి బిష్ణోయ్ బరిలోకి దిగనున్నాడు. తొలి మ్యాచ్‌లో భారత్ 238 పరుగుల భారీ స్కోర్ చేయగా.. న్యూజిలాండ్ 190 పరుగులకు ఆలౌటై 48 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలవగా.. రెండో టీ20 శుక్రవారం రాయ్‌పూర్ వేదికగా జరగనుంది.






# వెంకీ మామ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్!



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ హీరోగా జీతూ జోసెఫ్ తెరకెక్కించిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం'. మలయాళంలో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న ఈ మూవీకి సంబంధించిన రీమేక్‌లు, సిరీస్‌లు అన్ని భాషల్లోనూ బ్లాక్ బస్టర్ హిట్‌లుగా నిలిచి థార్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లపై అంచనాల్ని పెంచేసింది. ఈ సిరీస్‌లో ఇప్పటికే దృశ్యం, దృశ్యం 2 ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో రెండు భాగాలు రీమేక్ అయి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌లుగా నిలిచాయి. తమిళంలో కేవలం ఫస్ట్ పార్ట్ మాత్రమే రీమేక్ చేశారు. రెండవ భాగం రీమేక్ చేయలేదు. ఇప్పుడు మూడవ భాగం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మోహన్‌లాల్, మీనా జంగటా జీతూ జోసెఫ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కూడా పూర్తయిపోయింది. 'గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు 'దృశ్యం 3' రాబోతోంది' అంటూ మూడవ భాగాన్ని ప్రకటించిన టీమ్ రాకెట్ స్పీడుతో షూటింగ్ పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ మూవీని ఏప్రిల్ 2న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నామంటూ ఇటీవల డైరెక్టర్ జీతూ జోసెఫ్ ప్రకటించడం తెలిసిందే.అయితే హిందీ వెర్షన్‌కు ఈ కథ కాకుండా బాలీవుడ్ వర్గాలు కొత్త కథతో చేస్తున్నారని ప్రచారం జరిగింది. అయితే అందులో ఎలాంటి నిజం లేదని తాను అందించిన కథకే హిందీ నేటివిటీకి కొన్ని మార్పులు చేసి రూపొందిస్తున్నారని. దీన్ని అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని దర్శకుడు క్లారిటీ ఇవ్వడంతో ఇప్పుడు అందరి దృష్టి తెలుగు రీమేక్‌పై పడింది. అయితే మక్షమన్ లాల్ సినిమాలు తెలుగులోనూ డబ్ అయి విజయవంతం అవుతున్న నేపథ్యంలో 'దృశ్యం 3'ని వెంకటేష్ తెలుగులో రీమేక్ చేయకపోవచ్చనే కామెంట్‌లు వినిపించాయి. వెంకీ టీమ్ నుంచి కూడా ఇంత వరకు ఈ రీమేక్‌కు సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో ఇక తెలుగులో 'దృశ్యం 3' రీమేక్ లేనట్టేనని అంతా భావించారు. కానీ అది నిజం కాదని తెలుస్తోంది. ఈ మూవీ తెలుగు రీమేక్‌కు సంబంధించిన వర్క్ జూలైలో మొదలవుతుందని, అప్పుడే షూటింగ్ కూడా మొదలు పెడతారని తెలిసింది. మలయాళ 'దృశ్యం 3'కి సంబంధించిన రిలీజ్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న తరువాత దర్శకుడు జీతూ జోసెఫ్ తెలుగు రీమేక్ పనులు ప్రారంభిస్తారట. 'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ తరువాత వెంకటేష్ ప్రస్తుతం త్రివిక్రమ్ రూపొందిస్తున్న 'ఆదర్శకుటుంబం హౌస్ నం.47'లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఫ్యామిలీ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ తరువాతే వెంకటేష్ 'దృశ్యం 3' షూటింగ్‌కు డేట్స్ కేటాయిస్తాడట. జూన్, జూలై వరకు 'ఆదర్శకుటుంబం హౌస్ నం.47' చాలా వరకు షూటింగ్ పూర్తవుతుంది కాబట్టి 'దృశ్యం 3'ని స్టార్ట్ చేయాలనే ఆలోచనలో టీమ్ ఉన్నట్టుగా ఇన్ సైడ్ టాక్.

# మృణాల్ ప్యాకప్.. ఉగాది బరిలో శేష్ 'డెకాయిట్' పక్కా!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ ప్రస్తుతం తన అప్‌కమింగ్ మూవీస్ పనుల్లో ఫుల్ బిజీగా ఉన్నాడు. అతను నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డెకాయిట్' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. లేటెస్ట్ గా ఈ సినిమాకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తన పార్ట్ షూటింగ్‌ను కంప్లీట్ చేసుకుంది. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేస్తూ టీమ్ అందరూ కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేశారు. శేష్, మృణాల్ కాంబినేషన్ అనగానే ఆడియన్స్‌లో ఒక రకమైన క్యూరియాసిటీ ఉంది. ఎందుకంటే ఇద్దరు కూడా యాక్టింగ్ లో ఆరితేరినవారే. కాబట్టి డ్రామా ఎపిసోడ్స్ మామూలుగా ఉండవని చెప్పవచ్చు. ఇక ఈ హై ఓల్టేజ్ డ్రామా షూటింగ్ రీసెంట్‌గా ఒక ఎగ్జైటింగ్ షెడ్యూల్‌తో ముగిసింది. మృణాల్ తన షూటింగ్ ఫినిష్ చేయడంతో ఇప్పుడు సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత స్పీడ్ అందుకోనున్నాయి. సీతారామం సినిమాతో తెలుగు ఆడియన్స్‌కు దగ్గరైన మృణాల్, ఈ సినిమాలో ఎలాంటి రోల్ ప్లే చేస్తోందో చూడాలి. అయితే ఈ సినిమా రిలీజ్ డేట్ గురించి కూడా ఎలాంటి డౌట్స్ కి తావివ్వకుండా మరో క్లారిటీ ఇచ్చారు. 'డెకాయిట్' సినిమాను ఇదే ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఉగాది పండుగ కానుకగా ఈ చిత్రం థియేటర్లలోకి రాబోతోంది. పండుగ సీజన్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా తెలుగు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. బాక్సాఫీస్ వద్ద శేష్ మరోసారి తన మ్యాజిక్ రిపీట్ చేస్తారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ వెరైటీ సబ్జెక్ట్స్ ఎంచుకుంటూ ఉంటారు. ఈసారి 'డెకాయిట్' సినిమాతో ఒక



రొమాంటిక్ యాక్షన్ డ్రామాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇందులో శేష్ లుక్ చాలా కొత్తగా ఉండటంతో సినిమా రేంజ్ ఏంటో అర్థమైపోతోంది. కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు స్ట్రాంగ్ ఎమోషన్స్ కూడా ఈ సినిమాలో ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ సినిమాకు షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ల వంటి స్టార్స్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవ్వడం సినిమా వెయిటేజీని పెంచింది. సుప్రియ యార్లగడ్డ నిర్మాణంలో అన్నపూర్ణ స్టూడియోస్, ఎస్‌ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. టెక్నికల్ గా కూడా ఈ సినిమా చాలా స్ట్రాంగ్ గా ఉంటుందని మేకర్స్ భరోసా ఇస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ పీఎం అయినా ఆశ్చర్యం లేదు.. నిధి అగర్వాల్ బోల్డ్ స్టేట్‌మెంట్!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పొలిటికల్ జర్నీపై 'హరిహర వీరమల్లు' బ్యూటీ నిధి అగర్వాల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత ఏడాది విడుదలైన వీరమల్లు సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినప్పటికీ, ఆ షూటింగ్ సమయంలో పవన్‌ను దగ్గర నుండి గమనించిన నిధి.. ఆయన వ్యక్తిత్వం గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో ఆమె పవన్ పొలిటికల్ వ్యక్తిత్వం గురించి తన మనసులో మాట చెప్పారు. పవన్ కళ్యాణ్ ఒక సింహం లాంటివారని, ఆయన చాలా ధైర్యవంతుడని కొనియాడారు. ఎవరికీ లేనంత తెగింపు ఆయన సొంతమని, ఏదైనా సమస్య వస్తే ఒంటరిగా పోరాడగల సత్తా ఆయనకు ఉందని ఆమె పేర్కొన్నారు. పవన్‌ను ఒక పవర్ ఫుల్ లీడర్‌గా చూస్తున్న నిధి, ఆయనలో ఉన్న ఆ ధైర్యమే ఆయన్ని ఈరోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని వెల్లడించారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మన దేశానికి ప్రధానమంత్రి అయినా తాను అస్సలు ఆశ్చర్యపోనని నిధి అగర్వాల్ ఒక షాకింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన ఎప్పటికైనా పీఎం రేంజ్ కు వెళ్తారని ఆమె బలంగా నమ్ముతున్నారు. ఎందుకంటే ఆయన ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి రాలేదని, చాలా కాలంగా గ్రౌండ్ లెవల్ లో ఎంతో కష్టపడుతున్నారని ఆమె గుర్తుచేశారు. ఆయన పట్టుదల చూస్తుంటే దేశ అత్యున్నత పదవికి అర్హుడని ఆమె అభిప్రాయపడ్డారు. క్రమపద్ధతిలో నిర్మించుకుంటూ వస్తున్నారని నిధి వివరించారు. ఆయన విజన్ ఈరోజుది కాదని, ఏళ్ల తరబడి చేస్తున్న కృషికి ఇప్పుడు ఫలితం దక్కిందని ఆమె చెప్పుకొచ్చారు. ఎప్పుడూ ధైర్యంగా ఉంటూ, పది మంది కోసం నిలబడే గుణం పవన్‌ను ఒక గొప్ప నాయకుడిని చేసిందని ఆమె విశ్లేషించారు. పవన్ కళ్యాణ్ తో కలిసి పనిచేసిన అనుభవం గురించి చెబుతూ.. ఆయన వ్యక్తిత్వమే తనను ఎంతో ఆకట్టుకుందని నిధి అన్నారు. రాజకీయాల్లో ఇంత బిజీగా ఉండి కూడా పక్కా ప్లానింగ్ తో ముందుకు వెళ్లడం ఆయనకే సాధ్యమని ప్రశంసించారు. ఇక నిధి అగర్వాల్ కెరీర్ విషయానికి వస్తే, ఆమెకు ఈ మధ్య కాలంలో టైమ్ అంతగా కలిసి రావడం లేదని చెప్పాలి. వీరమల్లు సినిమాతో పాటు ఈ సంక్రాంతికి ప్రభాస్ తో కలిసి నటించిన 'రాజాసాబ్' కూడా బాక్సాఫీస్ వద్ద ఆమెకు ఆశించిన బ్రేక్ ఇవ్వలేకపోయాయి. వరుసగా రెండు భారీ ప్రాజెక్టులు చేసినా, అవి సక్సెస్ కాకపోవడం నిధి కెరీర్ కు కొంత మైనస్ అనే చెప్పాలి. అయినప్పటికీ ఆమె మళ్ళీ బిజీ అయ్యేలా అడుగులు వేస్తోంది.

# అదిరిపోయే స్టెప్పులతో ఇరగదీసిన ఇస్మార్ట్ బ్యూటీ..

నభా నటేష్.. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ని సొంతం చేసుకుని ఇస్మార్ట్ బ్యూటీగా చలామణి అవుతోంది ఈ ముద్దుగుమ్మ.'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 'అదుగో' అనే సినిమాలో కూడా నటించింది. అయితే ఈ సినిమా కూడా ఈమెకు పెద్దగా విజయాన్ని అందించలేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా సోలో బ్రతుకే సో బెటర్, డార్లింగ్, డిస్కో రాజా వంటి చిత్రాలలో నటించిన ఈమె.. ప్రస్తుతం ప్రముఖ హీరో నిఖిల్ సరసన స్వయంభు చిత్రంతోపాటు నాగబంధం అనే సినిమాలో కూడా నటిస్తోంది.ఇప్పటికే ఈ ఒండింటిలో కూడా చాలా అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది నభానటేష్. మరోవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకున్న ఈమె.. తాజాగా తన ఇన్స్టా వేదికగా ఒక వీడియోని పంచుకుంది.



# 2026 లో కొత్త భామలతో హాయ్!

టాలీవుడ్ కి నిరంతరం ఎంతో మంది కొత్త భామలు దిగుమతి అవుతుంటారు. వారిలో కొందరు మాత్రమే సక్సెస్ అవుతుంటారు. మిగిలిన వారు ప్రత్యామ్నాయాలు వెతుక్కుని బయటకు వెళ్లిపోతుంటారు. కానీ టాలీవుడ్ లో హిట్ అందుకున్న హీరోయిన్ మాత్రం లక్కీ గాళ్లే అవుతుంది. ఇక్కడున్నంత క్రేజ్ మరే భాషలో ఉండదు. ఇక్కడ సంపా దించినంత మరే భాషలో కూడా సంపాదించడానికి ఉండదు. టాలీవుడ్ లో ఉన్న పోటీతత్వమే అవకాశాలతో పాటు, మంచి పారితోషికం కూడా కల్పిస్తుంది. తాజాగా 2026 లో కొంత మంది భామలు టాలీవుడ్ కి హాయ్ చెప్పడానికి రెడీ అవుతున్నారు. దుల్కార్ సల్మాన్ హీరోగా నటిస్తోన్న 'ఆకాశంలో ఒక తార' చిత్రం తో తెలుగు నటి సాత్విక వీరవల్లి హీరోయిన్గా పరిచయమవుతుంది. స్వచ్ఛమైన తెలుగు అమ్మాయి లుక్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది. లంగావోణీలో అమ్మడు నిజంగానే ఆకాశంలో ఒక తారలా ఉంది. గీతా ఆర్ట్స్-వైజయంతీ బ్యానర్లు నిర్మిస్తోన్న చిత్రంలో ఓ తెలుగు నటిని తీసుకున్నారంటే? ఆమె సంథిగ్ స్పెషల్ కు అవకాశం ఉంది. ఈ విషయంలో సాత్విక ఎంతో లక్కీ కూడా. ఇంత పెద్ద నిర్మాణ సంస్థలో హీరోయిన్ గా పరిచయమైతే వచ్చే గుర్తింపు ప్రత్యేకమే. విజయం సాధిస్తే కొత్త అవకాశాలు క్యూ కడతాయి. ఈ సినిమా తర్వాత సాత్వికకు టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని పలువురు భావిస్తున్నారు.అలాగే ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ఫౌజీ' సినిమాతో పాకిస్తాన్ మూలాలున్న ఇమ్మాన్వీ ఇస్మైల్ హీరోయిన్ గా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే అమ్మడు డాన్సింగ్ ట్యాలెంట్ తో యువతను ఆకట్టుకుంది. హను రాఘవపూడి హీరోయిన్ గా తీసుకున్నాడంటే? ఆమె ప్రతి భావంతురాలు అయ్యే ఉంటుందని అందరి అంచనా. పాన్ ఇండియాలో రిలీజ్ అవుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే ఇమ్మాన్వీకి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుంది. ఇక్కడ నుంచి నేరుగా బాలీవుడ్ కి ప్రమోట్ అవ్వొచ్చు. అలాగే గుణశేఖర్ స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తోన్న 'యూఫోరియా' సినిమాతో సారా అర్జున్ తెలుగులోకి ఎంట్రీ ఇస్తుంది. 'ధురంధర్' విజయంతో అమ్మడి పేరు పాన్ ఇండియాలో ఇప్పటికే సంచలనంగా మారింది. ఆ సినిమా క్రేజ్ యూఫోరియాకు కలిసొస్తుంది. దీంతో 'యూఫోరియా' టీమ్ సారా అర్జున్ ని ప్రత్యేకంగా ట్రీట్ చేస్తోంది. ఆమె క్రేజ్ ను ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే సారాకి టాలీవుడ్ లో అవకాశాలు క్యూ కడుతున్నాయనే ప్రచారం జోరుగా జరుగుతోంది. 'ది రాజాసాబ్' సినిమాతో మాళవిక మోహనన్ ఇదే ఏడాది లాంచ్ అయిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. లాంచింగ్ మాళవికకు ఎలాంటి అవకాశాలు తెచ్చి పెడుతుందో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**